


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 01-05-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 191 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## విధుల నిర్వహణలో లక్ష్మణ రేఖను గుర్తుంచుకోవాలి

**: జస్టిస్ ఎన్.వి. రమణ**



దిల్లీ: మన కర్తవ్యాలను నిర్వర్తిస్తున్నప్పుడు మనకున్న లక్ష్మణ రేఖను కూడా గుర్తుంచుకోవాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ అన్నారు. కొన్ని ప్రభుత్వాలు కోర్టు ఆదేశాలను పట్టించుకోకపోవడంతో ధిక్కరణ కేసులు పెరుగుతున్నాయని, ఇది ప్రజాస్వామ్యానికి అంత ఆరోగ్యకరం కాదని తెలిపారు. దిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టుల సీజేలు, రాష్ట్రాల ముఖ్యమంత్రుల సదస్సు శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణతో పాటు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీజేఐ జస్టిస్ ఎన్.వి. రమణ మాట్లాడుతూ.. "న్యాయవ్యవస్థ బలోపేతానికి మరిన్ని చర్యలు అవసరం. న్యాయవ్యవస్థలో మౌలిక వసతులను త్వరతగతిన ఏర్పాటు చేయాలి. కేసుల పరిష్కారానికి మరింత సిబ్బంది కావాలి. కోర్టులో మానవ వనరుల కొరత తీరితే కేసుల భారం తగ్గుతుంది. న్యాయవ్యవస్థలో ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలి. ఏడాది కాలంగా జడ్జీల నియామకాల్లో ప్రభుత్వం పూర్తిగా సహకరించింది" అని తెలిపారు.

**ప్రజాస్వామ్యానికి మంచిది కాదు..**

న్యాయవ్యవస్థ, ప్రభుత్వ వ్యవస్థ పరస్పర సహకారంతో ముందుకు సాగితేనే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందని జస్టిస్ ఎన్.వి. రమణ అన్నారు. "ప్రజలతో ప్రత్యక్షంగా ఎన్నికైన వారిని అందరూ గౌరవించాల్సిందే. వార్డు సభ్యుడి నుంచి లోక్‌సభ సభ్యుడి వరకు అందరిని గౌరవించాలి. అయితే కోర్టుల ఆదేశాలను కొన్ని ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో ధిక్కరణ కేసులు పెరుగుతున్నాయి. న్యాయపరమైన తీర్పులు వచ్చినప్పటికీ ప్రభుత్వ ఉద్దేశపూర్వక చర్యలు ప్రజాస్వామ్యానికి అంత ఆరోగ్యకరం కావు" అని చెప్పుకొచ్చారు.

**పర్సనల్ ఇంట్రెస్ట్ లిటిగేషన్‌గా మారుతున్నాయి..**

ఈ సందర్భంగా ప్రజా ప్రయోజన వ్యాజ్యాల దుర్వినియోగంపై సీజేఐ ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు వీటిని 'పర్సనల్ ఇంట్రెస్ట్ లిటిగేషన్'గా మార్చుతూ.. వ్యక్తిగత వివాదాల పరిష్కారానికి ఉపయోగించుకోవడం బాధాకరమన్నారు. చట్టం అందరి విషయంలో సమానంగా ఉంటుందని, బాధితులకు న్యాయం అందించడంలో అంతర్భాగంగా ఉంటుందన్నారు.

**న్యాయభాష అందరికీ అర్థమయ్యేలా ఉండాలి: ప్రధాని**

ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ

తరువాయి 2లో..

## కేంద్రమంత్రి మాండవియాను కలిసిన సీఎం జగన్



ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయాను కలిశారు. దాదాపు అరగంటపాటు సాగిన భేటీలో ఏపీకి 13 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో నూతనంగా 13 జిల్లాలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో ప్రతి జిల్లాకో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేయాలని సీఎం జగన్ కేంద్రమంత్రిని విజ్ఞప్తి చేశారు.

## ఆర్మీ చీఫ్‌గా జనరల్ మనోజ్ పాండే



న్యూఢిల్లీ : ప్రస్తుత జనరల్ ఎంఎం నరవాణే పదవీ విరమణ చేసిన తర్వాత 29వ ఆర్మీ చీఫ్‌గా జనరల్ మనోజ్ పాండే శనివారం బాధ్యతలు చేపట్టారు. కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్ నుండి ఆర్మీ చీఫ్‌గా నాయకత్వం వహించిన మొదటి అధికారి జనరల్ పాండే కావడం విశేషం. ఫిబ్రవరి 1న ఆర్మీ వైస్ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించే ముందు సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ సెక్టార్లలో సరిహద్దు వాస్తవాధీనరేఖ (ఎల్ఎసి)ని కాపాడే తూర్పు ఆర్మీ కమాండ్‌కు పాండే నాయకత్వం వహించారు. భారతదేశం అనేక భద్రతా సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో జనరల్ పాండే ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రభుత్వ ప్రణాళికలతో.. ఇండియన్ నేవీ, ఎయిర్‌ఫోర్స్‌తో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుంది. గతంలో ఈ బాధ్యతలను జనరల్ బిపిన్ రావత్ నిర్వహించేవారు. ఆయన గత డిసెంబర్‌లో హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన తర్వాత

తరువాయి 2లో..

## ముంబైలో శ్రీవారి ఆలయాన్ని నిర్మించడానికి ముందుకు వచ్చిన రేమండ్ సంస్థ



నవీ ముంబైలో శ్రీవారి ఆలయ నిర్మాణ భూమి పత్రాలను టీటీడీకి అందించిన మహారాష్ట్ర మంత్రి

తిరుమల/తిరుపతి (విజయభాను న్యూస్) : మహారాష్ట్రలోని నవీ ముంబైలో శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం విరాళంగా ఇచ్చిన భూమికి సంబంధించిన పత్రాలను మహారాష్ట్ర ప్రభుత్వం తరపున ఆ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆదిత్య ఠాక్రే టీటీడీకి భూమి పత్రాలను అందజేశారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో శనివారం ఉదయం బోర్డు మీటింగ్ ప్రారంభానికి

తరువాయి 2లో..

## మే 2 వ తేదీన విశాఖలో పెన్షన్ అదాలత్

**ఖజానా ఉపసంచాలకులు, టి.శివరామ్ ప్రసాద్**


విశాఖపట్నం : మే 2వ తేదీన నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో "పెన్షన్ అదాలత్ ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ యువర్ డిస్టిక్" నిర్వహించబడుతుందని ఖజానా శాఖ ఉపసంచాలకులు టి.శివరామ్ ప్రసాద్ తెలిపారు. ఈ అదాలత్ లో పెండింగ్లో ఉన్న పెన్షన్ కేసులు, జీపీఎఫ్

తరువాయి 2లో..

## ఉన్నత విద్యలో పెరిగిన చేరికలు

- మత్స్య ఎగుమతుల్లో దేశంలో ఏపి టాప్
- వైఎస్సార్ జాబ్ మేళా ఓ పవిత్ర యజ్ఞం
- బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం రెట్టింపు చేసేలా చర్యలు చేపట్టాలి

**ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగంలో అమలు చేస్తున్న సంస్కరణలు, విద్యాదీవెన, వసతి దీవెన పథకాల ఫలితంగా గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో (జీఈఆర్) పెరిగిందని. ఇది 80 శాతానికి మించి పెరగాలని ఇటీవల ఉన్నత విద్యపై జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. శనివారం ట్విట్టర్ వేదికగా

తరువాయి 2లో..










# బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## - జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినం




విశాఖపట్నం (విజయభాను న్యూస్): బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విశాఖ జిల్లా ఎన్జీవోస్ ఫోరం అధ్యక్షురాలు డాక్టర్ శశి ప్రభ పిలుపునిచ్చారు. ఈ మేరకు జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినం సందర్భంగా వై ఆర్ జి కేర్ కార్యాలయంలో నిర్వహించిన పుస్తకావిష్కరణ సభలో ఆమె మాట్లాడారు. దేశంలో పెరుగుతున్న బాలకార్మికులను నిర్మూలించాలని ఇందుకుగాను వారి కుటుంబాలను దృష్టిలోకి తీసుకొని బాల కార్మికులు ఏర్పడకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించి ప్రతి ఒక్కరూ చదువుకునేలా చూడాలన్నారు. ఇందుకు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, దాతృత్వం కలిగిన ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఫోరం ప్రధాన కార్యదర్శి ప్రజ్ఞాన్ కుమార్ మాట్లాడుతూ పేద, నిరుపేద బాలలను శతశాతం ఆదుకుని ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయాలన్నారు. ఇందుకు తాము కూడా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే 1098 నెంబర్కు ఫోన్ ద్వారా సమాచారం తెలియజేయాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారి పేరు ఎవరికీ చెప్పడం జరగదని. రహస్యంగా ఉంచడం జరుగుతుందని వివరించారు. బాల వికాస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరవ ప్రకాశరావు మాట్లాడుతూ బాల కార్మికులు లేని వ్యవస్థను నిర్మించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. వై ఆర్ జి కేర్ సంస్థ కోఆర్డినేటర్ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ బాల్య దశలోనే బ్రతుకులు బుగ్గిపాలు కారాదన్నారు.

ఇందుకు గాను ప్రతి ఒక్కరూ కృషి చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీమ్ వ్యవస్థాపకులు జె వి రత్నం. స్వాంతన సంస్థ ప్రతినిధి యాని గ్రేస్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

# మహాకవి శ్రీశ్రీ జయంతి సందర్భంగా సాహితీ స్రవంతి నివాళులు




విశాఖపట్నం (విజయభాను న్యూస్): బా మహాకవి శ్రీశ్రీ 112 వ జయంతి సందర్భంగా ఈరోజు అనగా ఏప్రిల్ 30 2022న బీచ్ రోడ్ లో గల శ్రీ శ్రీ విగ్రహానికి సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ అజ శర్మ గారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎందరో కవులు ఎంతో అమూల్యమైన సాహిత్యాన్ని మానవాళికి అందించినప్పటికీ వారందరిలో శ్రీ శ్రీ ది ప్రత్యేకమైన స్థానమని సామాన్య ప్రజలకు అర్థమయ్యే సరళ భాషలో బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న కష్టాలను తెలియజేస్తూ వాటిని అధిగమించి నూతన సమాజ నిర్మాణానికి కృషి చేయవలసిన ఆవశ్యకతను, మార్గాన్ని నిర్దేశించారని తెలియజేశారు. కష్టజీవికి అటు ఇటు నిలిచే వాడే 'కవి' అని తను చెప్పాలనుకున్న విషయాన్ని ఒక్క వాక్కులు తెలియజేయగలగిన మహా మేధావి అని పేర్కొన్నారు. శ్రీ శ్రీ రచన అన్ని సమాజాలకు కాలాలకు మరీ ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితులను అద్దం పట్టేలా ఉంటాయని తెలియజేశారు.కార్మిక వర్గ సిద్ధాంతాన్ని చాటి చెప్పడంలో ముందున్నారు శ్రీశ్రీ విశాఖ వాసి కావడం మన అదృష్టమన్నారు. సాహిత్యాన్ని సామాన్యులకు అందించారని,శ్రీశ్రీ పేరుతో ఆంధ్రా యూనివర్సిటీ లో ఓ పీఠం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారులు శ్రీ శ్రీ వ్రాసిన మహాప్రస్థానం కవితలు,పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఆర్ కె ఎస్ వి కుమార్, జి.కోటేశ్వరరావు,కుమారమంగళం, కుమారి సాహితీ స్రవంతి నాయకులు పెంటకోట రామారావు,మూర్తి ,స్వతంత్ర కుమార్, ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు దండు నాగేశ్వర రావు, గుర్రం రమణ, చంటి, రమణ,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

# నిర్మించనున్న వడ్లపూడి ఫ్లై ఓవర్ ను సందర్శించిన జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ త్వరలో నిర్వహించనున్న వడ్లపూడి ఫ్లై ఓవర్ ను సందర్శించారు. శనివారం ఆయన జోన్-6, 69వ వార్డు పరిధిలోని తుంగ్లాం, వడ్లపూడిలో నిర్మించనున్న ఫ్లై ఓవర్ ను జివిఎంసి అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తయితే వడ్లపూడి, అగనంపూడి, లంకెలపాలెం, షీలా నగర్, తదితర ప్రాంతాల వారికి రవాణా సౌకర్యం సులభతరం అవుతుందని, ఈ మార్గం పూర్తయితే ప్రధాన రహదారుల రద్దీ కూడా తగ్గుతుందని కమిషనర్ తెలిపారు. ఫ్లై ఓవర్ ను దక్షిణ మధ్య రైల్వే, ఏపీఐఐసి, జివిఎంసి సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే దక్షిణ మధ్య రైల్వే శాఖవారు వారి భాగపు పనులు పూర్తి చేశారని మిగిలిన భాగం ఏపీఐఐసి మరియు జివిఎంసి కలసి పనులు చేయవలసి ఉందని ఫ్లైవర్ నిర్మాణానికి 15 కోట్లు వ్యయం అవుతుందని, ఏపీఐఐసి వాటా 7.5 కోట్లు రూపాయలు మంజూరు చేశారని, మిగిలిన పనులకు కార్పోరేషన్ కౌన్సిలలో ఆమోదం తీసుకొని ప్రభుత్వ అనుమతికి పంపించవలసి ఉన్నదని తెలిపారు. సంబంధిత ఇంజనీరింగ్ విభాగం వారి త్వరితగతిన ఫైల్స్ ను తయారు చేయవలసిందిగా కమిషనర్ ఆదేశించారు. కు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో పర్యవేక్షక ఇంజనీర్ గోవిందరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ ప్రసాద్ బాబు, అసిస్టెంట్ ఇంజనీర్లు శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# కౌలు సాగుపై ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

- యజమానుల నుంచి ప్రభుత్వమే భూములను సేకరించి కౌలుకు ఇవ్వాలి
- భూమి ఆధారంగా జీవనోపాధి ఏర్పాటు చేయాలి
- ఏపీ ప్రొఫెషనల్ ఫోరం రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



విజయవాడ (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో కౌలు సాగుపై ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఏపీ ప్రొఫెషనల్ ఫోరం తీర్మానించింది. శనివారం విజయవాడ ఐలాపురం కన్వెన్షన్ హాల్లో 'వ్యవసాయ రంగ సంక్షోభం - పరిష్కారాలు'అనే అంశంపై ఫోరం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. సమావేశానికి ఫోరం అధ్యక్షుడు నేతి మహేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో 70 నుంచి 80 శాతం పంటలు సాగు చేస్తున్నది కౌలు రైతులేనని స్పష్టం చేశారు. అలాంటప్పుడు కౌలు రైతుల నమోదు, పంట రుణాల మంజూరు నుంచి ఇతర ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందించేదాకా పర్యవేక్షించేందుకు ప్రత్యేక యంత్రాంగంతో కూడిన మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయం గిట్టుబాటుకాక.. పెట్టుబడులు తిరిగి రాక అప్పులపాలై కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ప్రభుత్వంలో చలనం లేదని దుయ్యబట్టారు. అధికార ప్రతిపక్షాలు కేవలం పరస్పర బూతు పురాణంతో కాలం వెళ్లదీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వామినాథన్? సిఫారసుల మేరకు ప్రతీ కౌలు రైతుకు ప్రభుత్వ భూమి హక్కు కల్పిస్తూ భూచట్టాన్ని సవరించాలని డిమాండ్? చేశారు. పంటలసాగుకు అయ్యే పెట్టుబడికి 50 శాతం అదనంగా కలిపి మద్దతు ధరలు నిర్ణయించాలని సూచించారు. పంటల బీమా పథకాన్ని ప్రతీ రైతువారీ పరిహారం చెల్లించేట్లు సవరించాలని కోరారు. రైతు భరోసా నుంచి ప్రతీ ప్రోత్సాహక రాయితీలను కౌలు రైతులకు అందేట్లు చూడాలన్నారు. లోపభూయిష్టంగా ఉన్న కౌల్దారీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంటలు సాగు చేయని భూ యజమానుల నుంచి ప్రభుత్వమే భూములను సేకరించి కౌలు రైతులకు లీజుకు ఇవ్వాలని సూచించారు. అప్పుడే కౌలు రైతులకు బ్యాంకుల నుంచి పంట రుణాలు అందుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో భూమితోనే జీవనోపాధి కల్పించేట్లు చేస్తే అది సుస్థిర అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. వ్యవసాయాన్ని గిట్టుబాటు చేసే విధానాలు అవలంబిస్తే విదేశాల్లో ఉన్న యువత కూడా గ్రామాలకు వచ్చి పంటలు సాగు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరిచి వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలని వక్తలు హితవు పలికారు.

సమావేశంలో మన ఊరి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పూనాటి నాగేశ్వర రావు, ఏపీ జర్నలిస్ట్ ఫోరమ్ అధ్యక్షుడుచెవుల కృష్ణాంజనేయులు, రాజకీయ విశ్లేషకుడు లక్ష్మీ నారాయణ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొరివి వినయ్ కుమార్, అఖిల భారత రైతు సంఘాల సమాఖ్య నేతలు కేశవరావు, రావుల వెంకయ్య, యలమందరావు, కౌలు రైతు నాయకుడు హరిబాబు, వెలగపూడి ఆజాద్, థామస్?, జనం పార్టీ నాయకులు ఆనంద్, చల్లా రత్నం రాజు, చింతపల్లి రాజు ప్రసంగించారు.

మొదటి పేజీ తరువాయి

# ఉన్నత విద్యలో పెరిగిన చేరికలు

పలు అంశాలు వెల్లడించారు. ఉద్యోగ కల్పన దిశగా కోర్సులను తీర్చిదిద్దాలని, ఇందుకోసం ఇప్పుడున్న కోర్సులకు అనుబంధ, ప్రత్యేక కోర్సులు తీసుకురావాలని, విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెరగాలని, ఇంగ్లీష్ పై పట్టు సాధించేలా గట్టి చర్యలు చేపట్టాలని సిఎం సూచించారని పేర్కొన్నారు. మత్స్య ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే అగ్ర స్థానంలో నిలిచిందని, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని కేంద్ర మత్స్య శాఖ సహాయ మంత్రి మురుగన్ ప్రశంసించారని అన్నారు. రాష్ట్రంలో మత్స్య సంబంధిత పరిశ్రమను మరింత బలోపేతం చేసే దిశగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఒకేసారి తొమ్మిది ఫిషింగ్ హార్బర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. రాష్ట్రంలో యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపడమే సీఎం జగన్ ఆశయమని, ఆయన కోరుకున్న విధంగా వైఎస్సార్ జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు సాధించిన వారి కుటుంబాల్లో ఆనందాలు వెల్లివిరిసాయని పేర్కొన్నారు. వేల కుటుంబాల్లో వెలుగులు నింపిన ఈ పవిత్ర యజ్ఞం తన జీవితంలో గొప్ప కార్యక్రమం గా భావిస్తున్నానని అన్నారు దేశంలో 111 ఏళ్లకు సరిపడా బొగ్గు నిల్వలున్నా మైనింగ్ లోపాల వల్ల విద్యుదుత్పత్తి సంక్షోభంలో పడిందని, 175 థర్మల్ ప్లాంట్లలో 105 కేంద్రాలు బొగ్గు కొరతతో ఎప్పుడైనా నిలిచిపోవచ్చని. 12 రాష్ట్రాల్లో కరెంటు కోతలు తప్పడం లేదని అన్నారు. ఈ మేరకు బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని రెట్టింపు చేయడంపై దృష్టి సారించాలని కోరారు. దేశంలోని అనేక థర్మల్ ప్లాంట్లకు బొగ్గు సరఫరా ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని ఇండియన్ రైల్వే దేశవ్యాప్తంగా 753 ట్రిప్పులు రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని అన్నారు. భారతదేశం విద్యుత్ అవసరాల కోసం 75 శాతం బొగ్గు మీదనే ఆధారపడుతుంది, భవిష్యత్ లో పునరుత్పాదక శక్తిపై దృష్టిసారించాలని పేర్కొన్నారు.

# విధుల నిర్వహణలో లక్ష్మణ రేఖను గుర్తుంచుకోవాలి

మాట్లాడుతూ.. దేశంలో ప్రధానమైన న్యాయవ్యవస్థ బలోపేతానికి మరిన్ని చర్యలు చేపడతామన్నారు. న్యాయవ్యవస్థలో ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటామన్నారు. "ఈ అమృత కాలంలో న్యాయ వ్యవస్థపై మనం దృష్టిపెట్టాలి. ప్రతి ఒక్కరికీ సులభంగా, త్వరతగతిన న్యాయం అందేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉంది. దేశంలో న్యాయ విద్యను అంతర్జాతీయ ప్రమాణాలతో అందించాల్సిన అవసరం ఉంది. ఇక, ప్రస్తుతం కోర్టుల్లోని న్యాయ వ్యవహారాలన్నీ ఆంగ్ల భాషలోనే జరుగుతున్నాయి. సామాన్యులకు అర్థమయ్యేలా న్యాయ భాషను రూపొందించాల్సిన అవసరం ఉంది. కోర్టుల్లో స్థానిక భాషలకు ప్రాధాన్యమివ్వాలి. అప్పుడే సామాన్యులకు న్యాయ వ్యవస్థపై నమ్మకం మరింత పెరుగుతుంది" అని మోదీ సూచించారు.

## మే 2 వ తేదీన విశాఖలో పెన్షన్ అదాలత్

సంబంధిత సమస్యలను సంబంధిత అధికారులతో సమీక్షించడానికి మరియు చర్చించడానికి అవకాశం ఉంటుంది. ఉదయం 11గంటల నుండి 5 గంటల వరకు జరిగే ఈ సమావేశంలో విశాఖపట్నంలోని పెన్షనర్లు, పెన్షన్ సంబంధిత ఫిర్యాదులు ఏమైనా ఉంటే వాటి పరిష్కారానికి హాజరు కావచ్చని ఆయన చెప్పారు. ఫించనుదారులు దరఖాస్తును, ఫిర్యాదును సమర్పించే టప్పుడు వారి పేరు, హోదా, పదవి విరమణ చేసిన సమయంలో బ్యాంకు వివరాలు, పదవీ విరమణ తేదీ, చిరునామాను టెలిఫోన్ నెంబర్లతో కోడ్ చేయాలి. పి పి ఓ కాపీలు మరియు బ్యాంకు పాస్ బుక్ జోడించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్, ఆంధ్రప్రదేశ్ వారు పాల్గొంటారని ఖజానా శాఖ ఉపసంచాలకులు తెలిపారు.

# ఆర్మీ చీఫ్‌గా జనరల్ మనోజ్ పాండే

ప్రభుత్వం ఎవరినీ నియమించలేదు. జనరల్ పాండే తన కెరీర్‌లో.. మన దేశంలో త్రివిధ దళాల సర్వీసెస్ అండమాన్ అండ్ నికోబార్ (సిఐఎన్‌సిఎఎన్) కమాండ్ చీఫ్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. అతను 1982లో కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్స్ (ది బాంబే సప్పర్స్)లో నియమించబడ్డాడు. అలాగే ఆయన అన్ని రకాల కేటగిరీల్లోనూ.. కమాండ్, సిబ్బంది నియమాకాల్లోనూ బాధ్యత వహించారు. జమ్మూ-కాశ్మీర్‌లోని ఆపరేషన్ పరాక్రమ్ సమయంలో నియంత్రణ రేఖ వెంబడి ఇంజనీర్ రెజిమెంట్, పశ్చిమ సెక్టార్‌లో ఇంజనీర్ బ్రిగేడ్, ఎల్‌ఓసి వెంబడి పదాతి దళం, పశ్చిమ లడక్‌లోని ఎత్తైన ప్రాంతంలో పర్వత విభాగానికి, ఈశాన్య ప్రాంతంలో ఒక కార్ప్స్‌కు నాయకత్వం వహించాడు.

# ముంబైలో శ్రీవారి ఆలయాన్ని నిర్మించడానికి ముందుకు వచ్చిన రేమండ్ సంస్థ

ముందు చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, బోర్డు సభ్యులు, టీటీడీ ఉన్నతాధి కారుల సమక్షంలో మహారాష్ట్ర మంత్రి పత్రాలను అందించారు. రేమండ్ గ్రూప్ చైర్మన్ మరియు ఎండి గౌతమ్ సింఘానియా తరపున, రేమండ్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ సంజీవ్ సరిన్ ఆలయ నిర్మాణానికి అయ్యే మొత్తం ఖర్చును తామే భరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదిత్య ఠాక్రే, సంజీవ్ సారిన్‌లను టీటీడీ చైర్మన్ సత్కరించారు. నవీ ముంబయిలోని ఉల్వేలో 10 ఎకరాల భూమిని కేటాయించినందుకు మహారాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. శ్రీవారి ఆలయ నిర్మాణానికి అయ్యే మొత్తం ఖర్చును భరించేందుకు ముందుకు వచ్చినందుకు రేమండ్ గ్రూప్ చైర్మన్ గౌతమ్ సింఘానియాకు టీటీడీ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.




# కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండండి

## - రోటరీ ఫ్రీ హెూమియో క్లినిక్ లో కోవిద్-19 వ్యాక్సినేషన్




గాజువాక (విజయభాను న్యూస్) : గ్రేటర్ విశాఖ 72వ వార్డు సమతా నగర్ లో గల రోటరీ ఫ్రీ హెూమియో క్లినిక్ లో కోవిద్-19 వ్యాక్సినేషన్ గాజువాక సమత రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వేయించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన 72వ వార్డు ఇంచార్జ్ సిరట్ల శ్రీనివాస్ (వాసు) మాట్లాడుతూ వ్యాక్సినేషన్ 3 డోసెస్ అందరూ చేసుకోవాల్సిందిగా మరియు కరోన కేసులు ఎక్కువ అవుతున్న సందర్భంలో అందరూ తగిన జాగ్రత్తలు వహించ వలసిందిగా తెలిపారు. ఎవరూ కూడా అజాగ్రత్తగా అశ్రద్ధగా ఉండకూడదని ఎటువంటి అవసరం వచ్చినా తనకి గానే గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డిని సంప్రదించవలసినదిగా చెప్పారు. ఆశా వర్కర్ పద్మ ఎటువంటి కష్ట సమయంలోనైనా రెస్పాండ్ అయ్యి అందరికీ అందుబాటులో ఉండి 72వ వార్డు ప్రజలందరికీ సేవ చేస్తుంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రోటరి ఫ్రీ హెూమియో క్లినిక్ చైర్మన్ విక్టర్ రాజు, రోటరీ సభ్యులు లక్ష్మణరావు, జాన్ డీన్, సూర్యనారాయణ, హిమంతరావు, రామకృష్ణ, రామచంద్ర రావు, డేవిడ్, ఆశా వర్కర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌కార్డు పడిపోయింది

యానాం సావిత్రినగర్‌కు చెందిన చింతా రామకృష్ణ S/o.చింతా చిన రామమూర్తికి చెందిన రేషన్‌కార్డు నెంబరు 465971 పడిపోయింది. ఈనెల 11వతేదీన ఆఫీసు నిమిత్తం యానాం వచ్చి ఇంటికి తిరిగి వెళ్ళుతుండగా సావిత్రినగర్ ప్రధాన రోడ్డు మార్గంలో పడిపోయింది. ఇది ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలియగోరుచున్నాము.

చింతా రామకృష్ణ
S/o. చింతా చినరామమూర్తి
డోర్ నెం: 5-13-030
సావిత్రినగర్, యానాం.
సెల్ నెంబర్ :
9948521149


# పేద ముస్లిం కుటుంబాలకు సరుకులు అందజేత

భీమునిపట్నం(విజయభాను న్యూస్) కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం నాడు ముస్లిం పర్వ దినం "రంజాన్ " సందర్భంగా భీమిలి జామియా మసీదు 15 పేద ముస్లిం కుటుంబాలకు 1 నెల సరిపడా కిరాణా ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ భీమిలి జామియా మసీదు నందు అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి జామియా మసీదు ముస్లిం పెద్దలు తాజుద్దీన్, సుభాని, భాషా, బషీర్, వారిష్, మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.





## GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

| S.No | Tender Notice No. | No of Works | Value of Works | Tender Downloading | Closing Date | Contact No |
|---|---|---|---|---|---|---|
| 1 | SH.T.N.No.04/2022-23/E.E-II(WS-M)/DB/Dt:29-04-2022 | 3 Works | Rs.20.60 Lakhs | 30-04-2022 | 07-05-2022 | 9948078503 |
| 2 | SH.T.N.No.07/2022-23/EE-II(Works)/DB, Dt:29-04-2022 | 04 Works | Rs.32,35,542.00 | 30-04-2022 | 04-05-2022 | 9948525297 |
| 3 | T.N.No.04/2022-23/EE-I(WS)/DB-I, Dt:29-04-2022 | 11 Nos | Rs.107.76 Lakhs | 02-05-2022 | 17-05-2022 | 9951532875 |
| 4 | SH.T.N.No.08/2022-23/E.E-VI/DB, Dt:29-04-2022 | 2 Works | Rs.32.54 Lakhs | 29-04-2022 | 09-05-2022 | 8106532001 |
| 5 | T.N.No.08/2022-23/SE(Mech)/EE(Mech), Dt:28-04-2022 | 4 Nos | Rs.238.86 Lakhs | 28-04-2022 | 12-05-2022 | 9490837666 |
| 6 | SH.T.N.No.09/2022-23/SE(Mech)/EE(Mech), Dt:28-04-2022 | 4 Nos | Rs.157.69 Lakhs | 29-04-2022 | 02-05-2022 | 9912826662 |
| 7 | T.N.No.10/2022-23/SE(Mech)/EE(Mech), Dt:27-04-2022 | 2 Nos | Rs.399.90 Lakhs | 29-04-2022 | 13-05-2022 | 9912826662 |
| 8 | SH.T.N.No.07/2022-23/SE(W-IV)/EE-VIII/DB, Dt:30-04-2022 | 1 No | Rs.51.77 Lakhs | 02-05-2022 | 11-05-2022 | 9912349454 |

Note: Further details at http://www.tender.apeprocurement.gov.in For Commissioner


# మే డే కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

విశాఖపట్నం, (విజయభాను న్యూస్) :దళిత బహుజన నాయకులు మరియు ప్రముఖ న్యాయవాది జె.సి. రామకృష్ణ తన జె.సి. ఆర్. లా అఫీస్ లో మాట్లాడుతూ మే డే కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి అని పిలుపు నిచ్చారు. కార్మికులు అంతా ఐక్యం అయి తమ హక్కులు కోసం సంఘటితంగా పోరాడాలని అన్నారు. కార్మికులు యొక్క శ్రమ ఫలితమే నాడు, నేడు అభివృద్ధి కి ఆనవాళ్లు అని, కార్మికుల శ్రేయసు కోసం పోరాడిన మహా వీరులకు మా జోహార్లు అని చెప్పారు.

# హాస్టల్స్ మరమ్మత్తులపై సమీక్ష

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి



ప్రిన్సిపాల్స్, వార్డెన్‌లనుద్దేశించి మాట్లాడుతున్న వీసీ ప్రసాద రెడ్డి

ఏయూ (విజయభాను న్యూస్) : సమస్యల రహితంగా విశ్వవిద్యాలయం హాస్టల్స్‌ను తీర్చిదిద్దాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఉదయం పాలక మండలి సమవేశ మందిరంలో ఆయన ప్రిన్సిపాల్స్, వార్డెన్‌లతో సమావేశమయ్యారు. ఏయూ ఆర్ట్స్, సైన్స్ కళా శాలల పరిధిలో విద్యార్థులకు వసతి కల్పనపై చర్చించారు. అవసరమైన హాస్టల్స్‌కు మరమ్మత్తులు చేపట్టాల్సిన ప్రాధ్యాతను గుర్తుచేశారు. చీఫ్ వార్డెన్ల పర్యవేక్షణలో, బ్లాక్ వార్డెన్లు నిత్యం హాస్టల్స్‌ను సందర్శించి, పనుల ప్రగతిని పరిశీలిం చాలని సూచించారు. నాణ్యమైన భోజనం, వసతి సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత కల్పించాలన్నారు. హాస్టల్స్‌లో అవసరమైన మరమ్మత్తులు చేపట్టడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. మరమ్మత్తులకు అవసరమైన వాటిని గుర్తించి సత్వరం చీఫ్ ఇంజనీర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మెస్‌లలో పనిచేసే సిబ్బందిపై నిరంతర పర్య వేక్షణ ఉంచాలన్నారు.

విద్యార్థులకు అందించే భోజన నాణ్యత, రుచిలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. సిబ్బంది ఉద్దేశపూర్వకంగా నాణ్యతను దెబ్బతీస్తే క్రమశిక్షణ చర్యలకు సైతం వెనకాడవద్దని చీఫ్ వార్డెన్స్‌కు సూచించారు. త్వరలో విద్యార్థులు వర్సిటీ రాను న్నారని వారు వచ్చే సమయానికి పూర్తిస్థాయిలో హాస్టల్స్‌ను సిద్ధం చేయాలన్నారు. హాస్టల్స్‌లో అనధికార వ్యక్తుల ప్రవే శాలు పూర్తిగా నిలువరించాలని సూచించారు. సెక్యూరిటీ వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు.

# ధరణి ఆధ్వర్యాన అంతర్జాతీయ బాల కార్మిక దినోత్సవం

## పాటలతో అవగాహన



విశాఖపట్నం, (విజయ భాను న్యూస్) :జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్స వం పురస్కరిం చుకుని శుక్రవారం నాడు ధరణి సంస్థ చైల్డ్ రైట్స్ అండ్ యు సహకారంతో లారీ పేట, ఎఎస్ ఆర్ నగర్ బస్తిల్లో పిల్లలతో మానవ హారం చేశారు. పాట లతో, కార్టూన్ లతో చదువు పట్ల అవగాహన కల్పించారు. కరోనా మహ మ్మారి పిల్లల చదువులను అస్థవ్యస్థంగా చేసిందని,పిల్లల పనుల్లోకి వెళుతున్నారని, బాల్యం చాలా అమూల్య మైనది విలువైన బాల్యాన్ని పిల్లలందరూ అనుభవించాలని ధరణి సంస్థ ప్రతినిధి బి.హరి వెంకట రమణ అన్నారు.ఉచిత నిర్బంధ విద్య ప్రకారం 14 సంవత్సరాలోపు పిల్లలందరూ చదువుకోవాలని తన కార్టూన్ ల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో బస్తీలో బాలబాలికలు,మహిళలు, వలంటర్లు,సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్స్ ఎమ్. రమాదేవి, ఐ. కృష్ణ కుమారి పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ మధురవాడ అధ్వర్యంలో కుట్టుమిషన్ ల వితరణ




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రోటరీ క్లబ్ ఆఫ్ మధురవాడ అధ్వర్యంలో స్వయం జీవనోపాధి నిమిత్తం 7 గురు నిరుపేద మహిళలకు సుమారు 50,000 రూపాయల విలువ కలిగిన మోటార్లతో కూడిన కుట్టుమిషన్ లను శనివారం బీచ్ రోడ్డులోని వైజాగ్ ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ లో రోటరీ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మద్దు జగదీశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జగదీశ్వరరావు ‍ప మాట్లా డుతూ నిరుపేద మహిళలకు ఈ కార్యక్రమం ద్వారా రోజుకు 200 నుండి 300 రూపాయల వరకు కుట్టు మిషన్ ల ద్వారా సంపాదిం చుకునే అవకాశం ఉందని తెలిపారు. అంతేకాకుండా భవిష్యత్తులో మరో 25 కుట్టు మిషన్ లను అర్హులైన పేద మహిళలకు రోటరీ క్లబ్ ఆఫ్ మధురవాడ ద్వారా అందజేయ నున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన వారు క్లబ్ అడ్వైజర్ శ్రీకిరణ్ బాబు గారిని 9440718191 నెంబర్ లో సంప్రదించగలరని తెలియ జేసారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ సోనియా, సెక్రటరీ ఝాన్సీ, శ్రీకిరణ్ బాబు, కొత్తా శ్రీనివాస్, సీత, పద్మిని సిన్హా, హాసిని, ధనంజయ, బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

# వేల భావాలను పలికించే శక్తి ఛాయాచిత్రానిది

## రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్





ఆంధ్రాయూనివర్శిటీ (విజయభానున్యూస్) : వేల భావాలకు పలికించే శక్తి ఛాయాచిత్రానికి ఉంటుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు.

శనివారం ఉదయం ఏయూ ఫోటోగ్రఫీ డిప్లమో విద్యార్థులు ఛాయాచిత్ర ప్రదర్శను ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తమ కెమేరా కన్నుతో వీక్షించి, బంధించిన ఛాయాచిత్రాలను తిలకించారు. బలమైన సందేశాన్ని, భావాన్ని పంపే శక్తి ఫోటోకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో జర్నలిజం విభాగాధిపతి ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, ఫ్యాకల్టీ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోవాలి

## - మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్




అల్లూరి జిల్లా. (విజయ భాను) పాడేరు: మండల కేంద్రంలో గల అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్య క్రమంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్తలు అభిమానులు నాయకులు తప్పకుండా పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోవాలనీ సభ్యత్వం నమోదు చేసుకున్న వారు మరణించిన వారికి ఇన్సూరెన్స్ రూపంలో రెండు లక్షలు డబ్బులు వస్తుందని అదే విధంగా పార్టీ గుర్తింపు పొంది ఉండాలని ప్రతి ఒక్కరూ తప్పక సభ్యత్వం నమోదు చేసే బాధ్యత ఆరు మండలల మండల అధ్యక్షులు, మండల ఉపాధ్యక్షులు,మండల కమిటీలు,పంచాయితి కమిటీలు చొరవ తీసుకుని ప్రతి ఒక్కరికీ సభ్యత్వం నమోదు చేయాలని కోరారు అనంతరం తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నాయకులు కృషి చేయాలని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ రావటం ఖాయమని కాబట్టి ప్రతీ ఒక్క కార్యకర్త,నాయకులు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పెదబయలు మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ త్రైసబు త్రినాథ్, మండల ఉపాధ్యక్షులు పాంగి నాగేశ్వరావు,అరకు పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షుడు కూడ భూషణం,అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నరాంజీ ప్రసాద్, అరకు పార్లమెంట్ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి కూడ వెంకటరావు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,అడుగులపుట్టు సర్పంచ్ నూకరాజు,వనభంగి సర్పంచ్ కొర్ర రాజు,గంపరాయి సర్పంచ్ బోర్గం అప్పారావు,మండల మహిళా అధ్యక్షురాలు కిముడు మహేశ్వరీ,అరడకోట పంచాయితి వార్డు మెంబర్లు బాలకృష్ణ, మత్స్యరాజు,టీడిపి సీనియర్ నాయకులు పోతురాజు,బతిరి రామరావు,చిట్టిబాబు, లక్ష్మణరావు,సల్లంగి రవి కుమార్,మాజీ ఎంపిటిసి బాడంనాయుడు,కొడపల్లి మాజీ ఎంపీటీసీ సింహాచలం,రాజారావు, లక్ష్మణ రావు,తాంగుల మహేష్, కోటి బాబు,డుంబ్రిగూడ మండల టీడీపీ నాయకులు గురు,ప్రసాద్, సిద్దేశ్వర రావు,త్రినాథ్,కోమటి, పాంగి జయరాం, వంతల రామమూర్తి,కిలో దామోదర్,అప్పారావు,టీడిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### సత్యదేవుడ్ని దర్శించుకున్న ట్రిబ్యునల్ జడ్జి డా.ఎన్.వి.బద్రీనాథ



అన్నవరం : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని గురువారం అడిషనల్ సెక్రటరీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మరియు సెక్రటరీ స్టేట్ గవర్నమెంట్ ట్రిబ్యునల్ డా.ఎన్.వి.బద్రీనాథ్ కుటుంబ సమేతముగా శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీస్సులు అనంతరం ఆలయ అధికారులు శ్రీ స్వామివారి ప్రసాదమును అందజేశారు.


**IN THE HON'BLE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**O.S.968/2021**

Between :
State Bank of India, RACPC-1
Visakhapatnam, Rep. by its Manager ...Plaintiff
And
Smt. Sasikala Sankhya and 3 others ...Defendants

To, **SUMMONS**

**Defendant No.2 :**
**Sri G. Narasimha Rao,**
S/o. Punnaiah, aged about 45 years,
R/at. H. No.2-10-57/2, Mindi,
BHPV Post, Visakhapatnam-530012.

Please take notice that the above plaintiff has filed the above suit against you for recovery of an amount of **Rs.4,33,826/-** together with subsequent interest and other reliefs. The above suit stands posted to **17-05-2022** for your appearance either in person or through an Advocate in the Court at **10:30 A.M** to answer the claim, failing which the matter will be disposed off as per law.

(By Order of the Hon'ble Court)

**V. VISWANADHAM,**
Advocate
Visakhapatnam,
**Cell : 9989032163**


### ఎంపీ సత్యవతిమ్మకు శుభాకాంక్షలు తెలిపీన అశాజ్యోతి



పరవాడ (విజయభాను న్యూస్) : అనకాపల్లీ ఎంపి బీశెట్టి సత్యవతిమ్మకు హుమ్యన్ రైట్స్ స్టేట్ సెక్ర్యటరీ అశాజ్యోతి మర్యాదపూర్వకంగా కలిసీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరము ఎంపి సత్యవతిమ్మ ఇటువంటి జన్మదిన శుభాకాంక్షలు మరిన్నీ జరిపికోవాలానీ, రానున్న రోజుల్లో మరిన్నీ ఉన్నత పదవులు పోందాలానీ పలువురు అకాక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తథితర్లు పాల్గోన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### పెట్టడం- నవతరం భవితకు బంగరుబాటలు

రేపటి ఉద్యోగాలకు అత్యవసరమైన నైపుణ్యాలను గుర్తించడం, నేటి విద్యార్థుల్లో వాటికి ప్రోదిచేసేలా కార్యాచరణ రూపొందించడం, ఆ మేరకు పిల్లల సామర్థ్యానికి పదును పెట్టడం- నవతరం భవితకు బంగరుబాటలు వేసే విశిష్ట విధానాలివి. సింగపూర్, జర్మనీ ప్రభృత దేశాలు ఆ మేరకు ప్రత్యేక కార్యక్రమాలతో తమ విద్యార్థులను ప్రణాళికాబద్ధంగా సానపడు తున్నాయి. తద్భిన్నంగా కాలంచెల్లిన పాఠ్యప్రణాళికలతో దేశీయంగా చదువులు చట్టుబండలవుతున్నాయి. భారతీయ పరిశ్రమల సమాఖ్య భాగస్వామ్యంతో 'వీబాక్స్' సంస్థ వెలువరించిన 'ఇండియా నైపుణ్యాల నివేదిక-2021' ప్రకారం- దేశవ్యాప్తంగా నూతన ఎంసీఏ పట్టభద్రుల్లో ఉద్యోగాలు సాధించగలిగిన సమర్థులు కేవలం 22శాతం. పాలిటెక్నిక్ పరిస్థితీ అధ్వానమే! దాన్ని పూర్తిచేస్తున్న వారిలో మూడొంతుల మంది తగిన నైపుణ్యాలను ఒడిసిపట్టలేకపోతున్నారు. ఎంబీఏ, ఇంజినీరింగ్ విద్యార్థుల్లో సగంమందికి పైగా సామర్థ్యాల లేమితో ఉద్యోగాల సాధనలో వెలాతెలాపోతున్నారు. 'భారతరత్న' సీఎన్ఆర్ రావు గతంలో ఉద్ఘాటించినట్లు- పాఠ్యాంశాల నవీకరణలో చురుగ్గా వ్యవహరించని విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థలదే ఈ పాపం! పాఠ్యపుస్తకాల నుంచి పరీక్షల నిర్వహణ వరకు మేటవేసిన పలు సమస్యలతో బడి చదువులూ అదే తీరుగా వట్టిపోతున్నాయన్నది యథార్థం. కొవిడ్ మహమ్మారి విజృంభించి విద్యాప్రమాణాలు మరీ దిగనాసిపోయిన దుస్థితిలో... 2022-23 విద్యాసంవత్సరానికి బోధనా ప్రణాళికల హేతుబద్ధీకరణకు జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్‌టీ) సమాయత్తమవుతోంది. సంక్షోభ సమయంలో పిల్లలపై భారం తగ్గించేందుకు పాఠ్యపుస్తకాల్లో మార్పులుచేర్పులు చేయాలని ఆ సంస్థ తాజాగా నిశ్చయించింది. తరగతి గదిలో మూసవిధానాల దుష్ఫలితంగా భారతీయ విద్యార్థుల్లో అత్యధికులు జ్ఞానార్జనలో విఫలమవుతున్నారని యునిసెఫ్ లోగడే హెచ్చరించింది. దేశాభివృద్ధికి విఘాతకరమైన ఆ దురవస్థ తొలగిపోవాలంటే- అన్ని స్థాయుల పాఠ్యప్రణాళికలూ ఎప్పటికప్పుడు నవ్యతను సంతరించుకోవాలి. మార్కులు, ర్యాంకులే లక్ష్యంగా సాగే బట్టీ చదువుల్ని వదిలిపెట్టి భావితరానికి జీవన నైపుణ్యాలను అందించే మేలిమి విద్యావ్యవస్థను కొలువుతీర్చాలి! చిన్ననాటి నుంచే వృత్తివిద్యలను బోధిస్తే, ఏ దశలో చదువుకు దూరమైనా పిల్లలు తమ కాళ్లపై తాము నిలబడగలరన్నది మహాత్ముడి మేలిమి సూచన. దశాబ్దాలుగా దాన్ని నిర్లక్ష్యం చేసిన పాలకుల పుణ్యమా అని దేశీయ యువశక్తి నీరుగారిపోతూ, నిరుద్యోగ భూత కబంధ హస్తాల్లో విలవిల్లాడుతోంది. సమగ్ర శిక్షా పథకం కింద దేశవ్యాప్తంగా 14 వేలకు పైగా పాఠశాలల్లో దాదాపు 16 లక్షల విద్యార్థులకు వృత్తివిద్యా బోధన కొనసాగుతోందని కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో ప్రకటించింది. దేశీయంగా మొత్తం బడిపిల్లల సంఖ్య(పాతిక కోట్ల మందికి పైగానే)తో పోలిస్తే అది చాలా స్వల్పం. పాఠశాలల్లో వృత్తివిద్యలను సమధికంగా ప్రోత్సహిస్తూనే- డిగ్రీ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించిన 'జీవన్‌కౌశల్' ప్రణాళికను పూర్తిస్థాయిలో పట్టాలకు ఎక్కించాలి. 21వ శతాబ్ది నైపుణ్యాలైన సృజనాత్మకత, విమర్శ నాత్మక బుద్ధి కుశలత, సాంకేతిక ప్రజ్ఞ, సంభాషణ, సమస్యా పరిష్కార సామర్థ్యాలను విద్యార్థుల్లో ఇనుమడింపజేసేలా పాలకుల కార్యాచరణ పదునుతేలాలి. 2030 నాటికి 30 కోట్ల మంది భారతీయ యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రైస్‌వాటర్‌కూపర్స్, యునిసెఫ్ ఇటీవల ముందుకొచ్చాయి. కనీస మౌలిక వసతులు, ఉపాధ్యాయుల కొరతతో కునారిల్లుతున్న పాఠశాలల స్థితిగతులు సత్వరం మెరుగు పడితేనే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పునాదులు పటిష్ఠ మవుతాయి. అంతర్జాతీయ శక్తిగా భారతదేశం వెలుగు లీనాలంటే- చదువుల్లో సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టి, భావి తరాన్ని నిపుణ మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు ముందడుగు వేయాల్సిందే!

# మహాకవి శ్రీశ్రీ చిత్రం పోస్టర్ విడుదల




మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : ఆర్.ఎల్.ఆర్.ఎంటర్టైమెన్ బ్యానర్ పై రూపొందిస్తున్న మహాకవి శ్రీశ్రీ చిత్రం పోస్టర్ ను శనివారం ఏయూ అంబేద్కర్ అసెంబ్లీ హాలులో ఎమ్మెల్సీ పి.వి.ఎన్. మాధవ్, వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ రాజీవ్ గాంధీ తో పాటు పలువురు ప్రముఖులు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా చిత్ర రచయిత సత్తివాడ శ్రీకాంత్ మాట్లాడుతూ తెలుగు, తమిళ్, కన్నడ, హిందీ భాషలలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు.మహాకవి శ్రీశ్రీ జీవితం ఆధారంగా ఈ చిత్రం రూపొందనున్నట్లు తెలిపారు.ఈ చిత్రానికి కథతో పాటు మాటలు కూడా తనే రాస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుందని, త్వరలోనే షూటింగ్ ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖ సమాచారం పత్రిక ఎడిటర్ సూరంపూడి వీరభద్రరావు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ కె.రమాదేవి, "మహాకవి శ్రీశ్రీ" చిత్ర దర్శకులు రత్నం వేణుగోపాల్, మట్టా లోకేష్ కుమార్, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్పర్సన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్,విశాఖ సమాచారం పత్రిక ఎడిటర్ సూరంపూడి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ హేమసుందర్ కు శ్రీశ్రీ కళావేదిక ఆత్మీయ సత్కారం




మద్దిలపాలెం(విజయభాను న్యూస్) : నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నేమాల హేమ సుందరరావు శ్రీశ్రీ కళావేదిక ఆత్మీయ సత్కారాన్ని అందుకున్నారు.మహాకవి శ్రీశ్రీ 112 వ జయంతి సందర్భంగా శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యాన ఆంధ్రా యూనివర్సిటీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసెంబ్లీ హాల్లో శనివారం జాతీయ శతాధిక కవి సమ్మేళనం నిర్వహించారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ కవి సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో కవులు రచయితలు హాజరయ్యారు.

ఈ నేపథ్యంలో శ్రీశ్రీ కళా వేదికకు సీనియర్ జర్నలిస్ట్ హేమ సుందర్ అందిస్తున్న మీడియా సహకారానికి కృతజ్ఞతగా ఆ సంస్థ ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆరవల్లి నరేంద్ర ఇతర ప్రతినిధులు పూలమాలవేసి దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను అందించారు.

# రాష్ట్రాన్ని అత్యాచారాల ప్రదేశ్ గా మార్చిన ఘనత సీఎం జగన్ దే

### - పార్లమెంట్ తెలుగు మహిళా అనంతలక్ష్మి




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అత్యాచారాల ప్రదేశ్ గా మార్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని పార్లమెంట్ తెలుగు మహిళా అనంతలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అత్యాచారాలపై పరామర్శించడానికి వెళ్లిన లోకేష్ పై రాళ్లు ఇసరాడం,చంద్రబాబు నాయుడుకి నోటీసులు ఇవ్వడం మీ చేత కానీ తనానికి నిదర్శనం.నేటికి సుమారుగా 800 లకి పైగా మహిళలపై అత్యాచారాలకు బాధ్యుడైన జగన్ రెడ్డికి మహిళా కమిషన్ నోటీసులు ఇవ్వాలి రాష్ట్ర డిజిపి కి హెూం మంత్రికి నోటీసు జారీ చేయాలి కానీ చంద్రబాబు కి కాదు , రోజా చంద్రబాబు నాయుడు కి,లోకేష్ కి క్షమాపణ చెప్పాలి, జబర్దస్త్ రోజా గన్ కంటే జగన్ ముందుంటాడు అని అన్నావు తల్లి భార్య చెల్లికే లేనిది రాష్ట్ర మహిళలపై గౌరవం ఉంటుందా,ఉంటే అత్యాచారం జరిగిన మహిళల్ని పరామర్శించే వాడు పరామర్శించడానికి వెళ్లిన లోకేష్ పై రాళ్లు రువ్వడం ,ఏ చీర కావాలో అని మాట్లాడటం ఒక మహిళగా మాకు సిగ్గుగా ఉంది. మహిళల మనలకు,ప్రాణాలకు రేటు కట్టడం చాలా సిగ్గు పడాలి, అందుకే మా తెలుగు మహిళలు పసుపు చీరను జగన్మోహన్ రెడ్డి కి పంపుతున్నామన్నారు. కట్టుకుంటే బుద్ధి జ్ఞానం వస్తుంది ,చేతకాని సిఎం రాజీనామా చేయాలి వాసిరెడ్డి పద్మ చట్టంలోని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ చదువుకోవాలి మహిళలపై జరుగుతున్న దాడులకు భద్రత కల్పించకపోగా ,ఆడవాళ్లగా మీరు ఫెయిల్యూర్ అయ్యారు కాబట్టి మహిళా కమిషన్ రాజీనామా చేయాలి జగన్ రెడ్డి ఈ రాష్ట్రానికి భవిష్యత్తు లేకుండా చేశాడు. ఈ కార్యక్రమంలో సత్యవతి, %o%.ఉమా ప్రమీల రావు కాసుల అమ్మ ఉమారాణి, గృహలక్ష్మి శ్రీదేవి ,మంగమ్మ, రాధా, సౌజన్య,అప్పల నరసమ్మ ,కుమారి, లక్ష్మీ లావణ్య, వెంకటరత్నం ,కమల ,పార్వతి, బబేలు, రమాదేవి ,వరలక్ష్మి ,మంగ, కే లక్ష్మి .తదితరులు పాల్గొన్నారు

# 'దిశా' చట్టంతోనే సత్వర న్యాయం

**- టిడిపి వాళ్ళు ఆడబిడ్డలను అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తున్నారు**

**- సీఎం జగన్ కు కృతజ్ఞతలు తెలిపిన కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పద్మావతి**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన గుంటూరు రమ్య హత్యకేసు తీర్పు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలన గొప్పదనానికి ఇదొక నిదర్శనమన్నారు.దిశ చట్టం వచ్చిన తరువాత తొలి విజయమిదని గుంటూరులో బీటెక్ విద్యార్థిని రమ్య హత్యకేసులో నిందితుడైన శశికృష్ణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఉరిశిక్ష విధిస్తూ తీర్పునిచ్చిందని, ఈ తీర్పును మహిళాలోకం స్వాగతిస్తుందని ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పద్మావతి అన్నారు. ఈ తీర్పుపై ఆమె స్పందిస్తూ ఇది దిశ చట్టం ప్రవేశపెట్టిన తరువాత తొలి విజయమని, ముఖ్యమంత్రిగా జగన్ పరిపాలన దక్షతకు ఈ తీర్పు నిదర్శనమని అన్నారు. అందుకే మహిళలంతా జగన్‌కు జేజేలు పలుకుతుంటే టీడీపీ మాత్రం ఆడబిడ్డల్ని అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తుందన్నారు.

హత్య జరిగిన పది గంటల్లోనే నిందితుడిని పోలీసులు పట్టుకుని దిశ చట్టం ప్రకారం ఐదు రోజుల్లో ఛార్జీషీటు దాఖలు చేసి విచారణ త్వరగా జరిగేలా దిశ ప్రత్యేక న్యాయవాదులతో వాదనలు విన్పించారని పద్మావతి చెప్పారు. హత్య జరిగిన 9 నెలల్లోనే నిందితుడికి ఉరిశిక్ష పడేలా చేయడం జగన్ పరిపాలన గొప్పతనమన్నారు. దిశ చట్టాన్ని కేంద్రం ఆమోదిస్తే 21 రోజుల్లోనే తప్పు చేసిన నిందితుల్ని శిక్షించవచ్చని అప్పుడే ఆడపిల్లలకు రక్షణ ఉంటుందన్నారు. దిశ చట్టం విలువ ఇవాళ అందరికీ తెలుస్తుందన్నారు .రమ్య ఘటన చాలా దురదృష్టకరమని శశికృష్ణ లాంటి మృగాల్ని ఏరిపారేయాల్సిన అవసరముందని ఆమె అన్నారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి పది లక్షల ఆర్థిక సహాయం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇంటిస్థలం ఇవ్వడమే కాకుండా ఇప్పుడా నిందితుడికి ఉరిశిక్ష పడేలా చేసి రమ్య ఆత్మకు శాంతి కల్గించారన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క మహిళపై కూడా ఎలాంటి అఘాయిత్యం జరగకుండా జగనమోహన్ రెడ్డి ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని , పోలీసుల రక్షణ, దిశ యాప్ ఉపయోగించేవారికి ఫలితాలు వెంటనే వస్తున్నాయని, ఇప్పుడు ఫాస్ట్‌ట్రాక్ కోర్టు తీర్పుతో మహిళలకు ఓ భరోసా వచ్చిందని పద్మావతి తెలిపారు. దిశ చట్టం అమల్లోకి వచ్చేలోగా ఈ విధమైన చారిత్రాత్మక తీర్పు రావడం అభినందనీయం అన్నారు.ఇక నుంచి ఆడపిల్లను కన్నెత్తి చూడాలంటేనే భయపడే పరిస్థితి తలెత్తిందన్నారు. అమ్మాయిలపై దాడి చేసేవారి పరిస్థితి ఎలా ఉంటుందో అర్ధమైందని ,ఇకనుంచి తప్పుచేయ్యాలంటే భయపడే పరిస్థితి కి తీసుకువచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి యావత్ మహిళా లోకం సలాం కొడుతుందని పద్మావతి తెలిపారు.

# పెరిగిపోతున్న ధరల బాదుడుపై నిరసనలు చేస్తే మీకు భయమెందుకు?

### - జగన్ పాలనంతా బాదుడే బాదుడు కార్యక్రమానికి ప్రజలలో స్పందన చూసి ఓడిపోతామేమోనని భయామా?

### -టిడిపి సంతబొమ్మాళి మండల పార్టీ నాయకులు



సంతబొమ్మాళి ( విజయ భాను న్యూస్) : నిత్యవసర సరుకులు ధరలు పెంచుతూ సామాన్యుడు జీవనమనుగడకు భారం కలిగిస్తూ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనపై మండలంలో తెలుగుదేశం పార్టీ నేతలు పలు పంచాయతీలలో నిరసనలు చేపడుతుండటం,సామాన్య ప్రజలు కూడా ప్రభుత్వ పాలనపై అసహనం వ్యక్తం చేయడంపై పాలక్షపక్షాలు చూసి భరించలేక అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని మండల తెదేపా నాయకులు తెలిపారు.

అధికారంలోకి వచ్చాక మీరు చేసిన అభివృద్ధి చూపించమని ఎక్కడికైనా చర్చకు రావడానికి సిద్ధమని మండల పార్టీ అధ్యక్షులు జీరు భీమారావు గారు తెలిపారు సమావేశంలో మండలనాయకులు, సంతబొమ్మాళి మండల తెలుగుదేశం మండల ప్రధానకార్యదర్శి రెడ్డి అప్పన్న, కర్రి విష్ణుమూర్తి, అధికారప్రతినిధి పుక్కళ్ళ.శ్రీనివాసరావు సర్పంచులు పల్లి జోగారావు, ఐటిడిపి టెక్కలి నియోజకవర్గ అధ్యక్షులు అప్పిని వెంకటేష్, సీనియర్ నాయకులు దూపాన రమణారెడ్డి మాజీసర్పంచ్లు పరపటి రాజశేఖర్ రెడ్డి, కూచెట్టి కాంతారావు, దూపాన కృష్ణారావు, శ్రీరంగం రాజులు మండల తెలుగుయువత అధ్యక్షులు కూచెట్టి.భానుప్రకాష్, మండల ఐటిడిపి ఇన్చార్జ్ బెండి అరుణ్ కుమార్, వారాధి చంటి, సవ్వాన ప్రసాదు, సూరాడ ధనరాజు, గోపాల్, వినోద్ కుమార్, పాల్గొన్నారు.,యువత,అభిమానులు పాల్గొన్నారు



# మాణిక్యాంబ కాలనీ సమస్యలు పరిష్కరిస్తాం

## - సిసి రోడ్లు గడ్డలో పూడికలు తీత వేగవంతం చేస్తాం
## - జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్రావు



మురళీనగర్ (విజయభాను న్యూస్) : గ్రేటర్ విశాఖ 49వ వార్డు మాణిక్యాంబ కోలని, రజక వాంబే కొలనిలో జి.వి.ఎమ్.సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకర రావు తో పాటు జీవీఎంసీ అధికారులు పర్యటించారు. ఎ.ఇ శ్రీనువాసు, వర్క్ ఇన్స్పెక్టర్ రామారాజు, శానటరీ ఇన్స్పెక్టర్ సూరి బాబు, సచివాలయ సిబ్బంది తో స్థానిక సమస్యల పై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా కార్పొరేటర్ అల్లు శంకర రావు మాట్లాడుతూ మాణిక్యంబ కొలని వాసుల సి.సి.రోడ్డు యిటివలే కాలంలొ టెండర్లు పిలిచామని త్వరతగతిన పనులు ప్రారంభిస్తామని. మరమ్మత్తులకు గురైనా కాలువులు సి.సి.రోడ్లుకు ఎ.ఇ తో అంచనాలు వేయడం జరుగుతుందని రానున్న రోజుల్లో టెండర్లు పిలిచి రోడ్లు అందుబాటులోకి తెస్తమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర భట్టరాజుల డవల్పెమెంట్ డైరెక్టర్ నీడిమోళి రవికుమార్,వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ అయినింటి రవి కూమార్ వార్డు యూత్ అధ్యక్షులు ఎల్.వి.సుధాకర్, వార్డు బూత్ అధ్యక్షులు మెర్సి, బొట్ట శంకర్, గ్రామస్తులు, వాలెంటర్లు పాల్గొన్నారు.

# రెండు నెలల్లో నాటుసారాను నిర్మూలించాలి

## - జిల్లా పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు : జిల్లా ఎస్పీ



అనకాపల్లి జిల్లా (విజయభాను న్యూస్) : నాటుసారాను అనకాపల్లి జిల్లా నుండి పూర్తిగా నిర్మూలించాలనే ఉద్దేశంతో పరివర్తన కార్యక్రమం ద్వారా జిల్లా ఎస్ పి. గౌతమి శాలి ఐపీఎస్., ఆదేశాల మేరకు పోలీసులు గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పిస్తూ, జిల్లాలో భారీ ఎత్తున నాటుసారా బట్టిలపై దాడులు నిర్వహిస్తున్నారు. నాటుసారా వల్ల జరిగే దుష్పరిణామాలు గూర్చి గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ, నాటుసారా బట్టీలపై దాడులు నిర్వహిస్తున్న జిల్లా పోలీసులు ఏప్రిల్ నెలలో నాటుసారా తయారీకి ఉపయోగపడే బెల్లం పులుపు సుమారు 51,000 లీటర్ల ధ్వంసం చేశారు. 133 నాటుసారా కేసులు నమోదు చేసి, 750 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని, 127 మందిని అరెస్టు చేశారు. తేది.30.04.2022న: 10,000 లీటర్ల బెల్లం పులుపును స్థానిక పోలీసులు మరియు SEB సిబ్బందితో దాడి చేసి ధ్వంసం చేశారు. నాటుసారా తయారికి ఉపయోగపడే పాత్రలు, బెల్లం పులుపు నిల్వ చేసే డ్రమ్ములు, ప్లాస్టిక్ సంచులు తదితర వస్తువులను దహనం చేసి, కేసులు నమోదు చేస్తున్న పోలీసులు.

1. పాయకరావుపేట మండలం, రాజవరం గ్రామ సమీపంలో 5,000 లీటర్ల బెల్లం పులుపు ను ఎస్సై ప్రసాదరావు సిబ్బందితో దాడి చేసి ధ్వంసం చేశారు. 2. వి.మాడుగుల మండలం, ఒంట్రువీధి మరియు ఎల్.గవరవరం గ్రామల సమీపంలో 2,000 లీటర్ల బెల్లం పులుపు ను SEB, ఎస్సై రామారావు సిబ్బందితో దాడి చేసి ధ్వంసం చేశారు. 3. రావికమతం మండలం, గదబపాలెం గ్రామ సమీపంలో 1300 లీటర్ల బెల్లం పులుపు ను ఎస్సై జోగారావు సిబ్బందితో దాడి చేసి ధ్వంసం చేశారు. 4. రోలుగుంట మండలం, అర్ల గ్రామ సమీపంలో 900 లీటర్ల బెల్లం పులుపు ను ఎస్సై నాగ కార్తీక్ సిబ్బందితో దాడి చేసి ధ్వంసం చేశారు. 5. ఏ.కోడూరు పిఎస్ పరిధి కె.కోటపాడు మండలం, కొత్తభూమి గ్రామ సమీపంలో 200 లీటర్ల బెల్లం పులుపు ను SEB ఎస్సై ఎం.రఘువర్మ సిబ్బందితో దాడి చేసి ధ్వంసం చేశారు. 6. మాకవరపాలెం మండలం, పైడిపాల గ్రామ సమీపంలో 600 లీటర్ల బెల్లం పులుపు ను ఎస్సై రామకృష్ణారావు సిబ్బందితో దాడి చేసి ధ్వంసం చేశారు.

# వనదుర్గమ్మవారి ఆలయంలో ఘనంగా ప్రత్యంగిరా హెూమం



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో అమావాస్య పర్వదినం సందర్భంగా క్షేత్ర రక్షకురాలైన వనదుర్గమ్మవారి ఆలయంలో శనివారం ఘనంగా ప్రత్యంగిరా హెూమం నిర్వహించారు. దుష్ట శక్తులను రక్షించేది,శత్రువుల భాధల నుండి రక్షణ కొరకు సకల కార్యముల యందు విజయం చేకూర్చడానికి నిర్వహించే ప్రత్యంగిరా దేవతా హెూమాన్ని లోక శ్రేయస్సు కొరకు,సర్వజనహితం కొరకు దేవస్థానం వారు ఘనంగా ప్రత్యంగిరా హెూమం నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వరుని పూజ చేసి ప్రత్యంగిరా దేవతా వేద మంత్రాలను పారాయణము చేస్తూ హెూమాన్ని చేసారు. అనంతరం వేద మంత్రోచ్ఛారణలు,మంగళ వాయిద్యాలు నడుమ సుగంధ భరిత ద్రవ్యాలను షోడశోపచార పూజలు చేసి మహా పూర్ణహుతి సమర్పించారు.పూజా కార్యక్రమాలను అర్చకులు చల్లపల్లి.ప్రసాద్ శర్మ,కూచిభట్ల.ప్రసాద్,చిట్టెం.వాసు,చిట్టెం.నగేష్ మరియు వేద పండితులు,వైదిక బృందం ఆద్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

కాట్రేనికోన : కోనసీమ జిల్లా ముమ్మిడి వరం నియోజవర్గం కాట్రేనికోన మండలం అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కటిన చర్యలు తప్పవని కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా హెచ్చరించారు. కాట్రేనికోన మండలం కందికుప్పకు చెందిన రైతు నూకల రామా రావు తన పొలానికి సమీపంలో కొందరు రైతులు ఆక్వా నిమిత్తం చెరువు తవ్వకం పనులు చేపట్టడంపై కోర్టు ను ఆశ్రయించారు. దీంతో జిల్లా కలెక్టర్ శుక్లా శుక్రవారం రొయ్యల చెరువులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.సి.హెచ్. అప్పారావు, కార్యదర్శి వాసు, ఎపిం ఎం శ్యామ్ రాజ్, విఆర్వో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల కోర్టు జిల్లా కమిషన్ చైర్ పర్సన్ కు సత్కారం



సబ్బవరం (విజయభాను న్యూస్) : వినియోగదారుల కోర్టు జిల్లా కమిషన్చైర్ పర్సన్ గా నూతనంగా నియమించబడిన జి. తనూజ ను స్థానిక పి ఎం ఎన్ డిగ్రీ కళాశాల, వి వి ఆర్ కె ఎం ఎల్ కళాశాలల అధినేత బొడ్డు నాగేశ్వరరావు దంపతులు దుశ్శాలువ కప్పి సత్కరించి, పుష్పగుచ్ఛం తో అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

# గ్రామాల అభివృద్ధిలో సచివాలయాల పాత్ర కీలకం

## నిర్దేశించిన పనులు సకాలంలో పూర్తి కావాలి
## పెండింగ్ బిల్లులు చెల్లింపులను వేగవంతం చేయాలి
## సీఎం జగన్మోహన్రెడ్డి ఆశయాలకు కంకణబద్ధులై పనిచేయాలి
## స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆమదాలవలస (విజయభాను న్యూస్) : గ్రామ సచివాలయ వ్యవస్థ అంకురార్పణ ద్వారా, రాష్ట్ర ముఖ్యమంత్రి విప్లవాత్మక పాలనకు శ్రీకారం చుట్టారని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. అమదాలవలస స్థానిక ఎస్ ఎస్ ఎన్ కళ్యాణ మంటపం లో శనివారం పంచాయతీ రాజ్ మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో, సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి శరవేగంగా జరుగడంలో సచివాలయ సిబ్బంది పాత్ర మరువలేనిదని అన్నారు. సామాన్య ప్రజానీకానికి, గ్రామాల్లోని ప్రభుత్వ సేవలు సకాలంలో లభిస్తున్నాయన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా వివిధ శాఖ అధికారులు పని చేయాలని ఆయన సూచించారు. మండలంలో పలు గ్రామాల్లో ఇప్పటికే గ్రామ సచివాలయ నూతన భవనాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ లు, రైతు భరోసా కేంద్రాలు వంటి నిర్మాణాలకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిర్దేశిత సమయంలో వీటి నిర్మాణాలు పూర్తి అయ్యాయన్నారు.కొన్నిచోట్ల నిర్మాణాలు అసంపూర్తిగా కొనసాగడం పట్ల స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తప్పవన్నారు. కొన్ని గ్రామాల్లో డ్రైనేజీలు, రోడ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. వాటిని సకాలంలో పూర్తి చేయడంలో అధికారుల నిర్లక్ష్యం తేట తెల్లం అవుతుందన్నారు.ఇది సరైన పద్ధతి కాదన్నారు.సీఎం ఆలోచనలకు అనుగుణంగా మండలంలో ప్రతి గ్రామం కొత్త రూపు సంతరించుకోవడానికి అధికారులు పాటుపడాలని స్పష్టం చేశారు.పనులు పూర్తి చేసిన వాటికి తక్షణం బిల్లులు చెల్లింపులు జరిగేలా చొరవ చూపాలని ఆయన ఆదేశించారు.పూర్తి చేసిన పనులకు బిల్లులు చెల్లింపుల్లో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, పలువురు సర్పంచులు స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు.ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, ఎంపీపీ తమ్మినేని శ్రీరామమూర్తి, జడ్పిటిసి బెండి గోవిందరావు,వైస్ ఎంపీపీ లు మానుకొండ వెంకటరమణ, జగన్నాధరావు, డిసిఎంఎస్ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణ రావు, పిఎసిఎస్ అధ్యక్షులు జానకిరామ్ పంచాయతీరాజ్ ఎస్ ఈ వి ఎస్ ఎన్ మూర్తి, ఈ ఈ పి అర్ గిరిధర్, డి ఈ చలపతిరావు, ఏఈ అరుణ్ కుమారి, ఆర్డబ్ల్యూఎస్ అధికారి లలిత కుమారి తాహసిల్దార్ పద్మావతి మండల సర్పంచులు ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక హెూదా కోసం రాష్ట్ర వ్యాప్త పాదయాత్ర..


## - పిసిసి చీఫ్ శైలజనాథ్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విభజన ఒప్పందాల బిజెపి ఎన్నికల హామీ ప్రకారం ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా విశాఖ రైల్వే జోన్ కడప ఉక్కు ఫ్యాక్టరీ కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా వంద రోజుల పాదయాత్ర సన్నాహాలు జరుగుతున్నాయని ఈ పాదయాత్ర ద్వారా సుమారు 120 నియోజకవర్గాలు ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చేస్తున్న మోసాన్ని తెలియజేస్తామని పిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజానాథ్ తెలిపారు. ఒక ప్రైవేట్ కార్యక్రమానికి విశాఖపట్నం ఈరోజు విచ్చేసిన ఆయన రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జి ఎ నారాయణరావు మరియు నగర అధ్యక్షుడు జి గోవిందరాజు తో కలిపి ఈ విషయాన్ని తెలియజేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ సన్నద్ధంగా ఉండాలని నిరంతరం స్థానిక సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక హెూదా ఒక్కటే ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి పదంలో నడిపిస్తుందని ఇది వచ్చేదాకా పోరాడుదాం అని రాష్ట్రప్రభుత్వం ఎంపీలందరూ మరియు గౌరవ ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని తెలియజేశారు. పెరిగిన ధరలతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని పాడైపోయిన రోడ్లు ఇతర రాష్ట్రాలలో చులకనగా మాట్లాడుతున్నారని తెలియజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జి ఎ నారాయణరావు మాట్లాడుతూ విశాఖ రైల్వే జోన్ పూర్తి ప్రకటన వచ్చేవరకు కార్య రూపం దాల్చే వరకు గట్టిగా పోరాడతామని తెలియజేశారు దీనికి ఎంపీలందరూ మద్దతు ఇవ్వాలని కోరారు నగర అధ్యక్షులు గొంప గోవిందరాజు మాట్లాడుతూ విశాఖలో త్వరలోనే 500 మోటర్ బైక్ ర్యాలీ చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో లో రాష్ట్ర ట్రైనింగ్ సెల్ ఇన్చార్జి డోల శ్రీనివాస్ నాగ ఫణి గాదం మహేష్ బొడ్డు శ్రీనివాస్ ఆడారి రమేష్ నాయుడు శరగడం రమేష్ సుంకర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి విధేయుడిగా పనిచేసినందుకు సస్పెండ్ చేశారా

## జిల్లా కమిటీతో కోరాడ నాగభూషణ్



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : తెలుగుదేశం పార్టీ నియమావళికి కట్టుపడి, పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా నిబద్ధతతో పనిచేసినందుకు పార్టీ నుండి సస్పెండ్ చేశారా. అని విశాఖ జిల్లా కమిటీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ముందు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషన్ వాపోయారు.విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుతో శనివారం భీమిలి నియోజక వర్గంలో ఉన్న ముఖ్య నాయకులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావుతో కోరాడ నాగభూషన్ తన గోడును విన్నవించారు. తెలుగుదేశం పార్టీ అంటే నాకు ప్రాణం అని పార్టీ కష్టకాలంలో ఉండేటప్పుడు నియమ నిబద్ధతతో కట్టుబడి ఉన్నానని అన్నారు. అధికార పార్టీ నాయకులు వారి పార్టీలోకి రమ్మని ఎంత వత్తిడి చేసినా ఒక్క అడుగు కూడా వెనుక వేయకుండా అమ్మలాంటి తెలుగుదేశం పార్టీకి కట్టుబడి ఉన్నానని అన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా కొంతమంది అభ్యర్థులకు ఆర్థిక సాయం చేసి ఆదుకునే నైజం నాదని కోరాడ నాగభూషన్ అన్నారు. పార్టీ పరంగా వారంలో కనీశం రెండు కార్యక్రమాలు అయినా చేసి ప్రజల మధ్య ఉండే నాయకుడినని అన్నారు. ఒకే పార్టీలో ఉంటూ పార్టీ నియమావలికి కట్టుబడి ఉన్నానని అన్నారు. ఇంతలా పార్టీకి విధేయుడినైనందుకు నాపై సస్పెండ్ వేటు వేశారా..? అని అడిగారు. దీనినిబట్టి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎటువంటి మెస్సేజ్ ఇద్దామని అనుకుంటున్నారో చెప్పాలని అడిగారు. పార్టీకి వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నానని ఎవరో గిట్టని వారు పిర్యాదు చేస్తే జిల్లా కమిటీకి, భీమిలి నియోజకవర్గ సమన్వయ కమిటీకి తెలియకుండా సస్పెండ్ ఎలా చేస్తారని అన్నారు. కనీశం నేను భీమిలి నియోజకవర్గంలో పార్టీకి వ్యతిరేకంగా ఒక్క కార్యక్రమం అయినా చేశానని నిరూపిస్తే పూర్తిగా రాజకీయలనుండి తప్పుకుంటానని కోరాడ నాగభూషన్ అన్నారు. ఈరోజు నన్ను సస్పెండ్ చేయడం వలన నాకు మద్దతుగా భీమిలి నియోజకవర్గంలో ఉండే రాష్ట్ర కమిటీ నాయకులు, కార్పొరేటర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పీటీసీలు మరియు ముఖ్య నాయకులు వచ్చారంటే అర్థం చేసుకోవాలని అన్నారు. ఇలాంటి పరిణామాలు అమ్మలాంటి తెలుగుదేశం పార్టీకి నష్టం కలుగకుండా ఉండాలన్నదే నా ద్యేయమని అన్నారు. ఎవరో గిట్టని వారు చెప్పిన మాటలు విని ఇలాంటి చర్యలకు బ్రేక్ వేయాలని లేకపోతే పార్టీ నష్టపోయే ప్రమాదం ఉందని కోరాడ నాగభూషన్ జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ముందు వాపోయారు. తెలుగుదేశం పార్టీ అంటే నాకు ప్రాణం అని పార్టీ కష్టకాలంలో ఉండేటప్పుడు నియమ నిబద్ధతతో కట్టుబడి ఉన్నానని అన్నారు. అధికార పార్టీ నాయకులు వారి పార్టీలోకి రమ్మని ఎంత వత్తిడి చేసినా ఒక్క అడుగు కూడా వెనుక వేయకుండా అమ్మలాంటి తెలుగుదేశం పార్టీకి కట్టుబడి ఉన్నానని అన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా కొంతమంది అభ్యర్థులకు ఆర్థిక సాయం చేసి ఆదుకునే నైజం నాదని కోరాడ నాగభూషన్ అన్నారు. పార్టీ పరంగా వారంలో కనీశం రెండు కార్యక్రమాలు అయినా చేసి ప్రజల మధ్య ఉండే నాయకుడినని అన్నారు. ఒకే పార్టీలో ఉంటూ పార్టీ నియమావలికి కట్టుబడి ఉన్నానని అన్నారు. ఇంతలా పార్టీకి విధేయుడినైనందుకు నాపై సస్పెండ్ వేటు వేశారా..? అని అడిగారు. దీనినిబట్టి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎటువంటి మెస్సేజ్ ఇద్దామని అనుకుంటున్నారో చెప్పాలని అడిగారు. పార్టీకి వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నానని ఎవరో గిట్టని వారు పిర్యాదు చేస్తే జిల్లా కమిటీకి, భీమిలి నియోజకవర్గ సమన్వయ కమిటీకి తెలియకుండా సస్పెండ్ ఎలా చేస్తారని అన్నారు. కనీశం నేను భీమిలి నియోజకవర్గంలో పార్టీకి వ్యతిరేకంగా ఒక్క కార్యక్రమం అయినా చేశానని నిరూపిస్తే పూర్తిగా రాజకీయలనుండి తప్పుకుంటానని కోరాడ నాగభూషన్ అన్నారు. ఈరోజు నన్ను సస్పెండ్ చేయడం వలన నాకు మద్దతుగా భీమిలి నియోజకవర్గంలో ఉండే రాష్ట్ర కమిటీ నాయకులు, కార్పొరేటర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పీటీసీలు మరియు ముఖ్య నాయకులు వచ్చారంటే అర్థం చేసుకోవాలని అన్నారు. ఇలాంటి పరిణామాలు అమ్మలాంటి తెలుగుదేశం పార్టీకి నష్టం కలుగకుండా ఉండాలన్నదే నా ద్యేయమని అన్నారు. ఎవరో గిట్టని వారు చెప్పిన మాటలు విని ఇలాంటి చర్యలకు బ్రేక్ వేయాలని లేకపోతే పార్టీ నష్టపోయే ప్రమాదం ఉందని కోరాడ నాగభూషన్ జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ముందు వాపోయారు. నా జీవితాంతం తెలుగుదేశం పార్టీలో ఉంటూ ప్రజా సేవ చేయాలన్నదే నా లక్ష్యమని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు కర్రీ సీతారాం, రాష్ట్ర కమిటీ కార్యదర్శి, గంటా నూకరాజు, సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు, బమ్మిడి సూర్యనారాయణ, జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి పాసర్ల ప్రసాద్, మాజీ జెడ్పిటిసి బమ్మిడి ఉమ, 7వ వార్డు కార్పొరేటర్ పిల్లా వెంకటరావు, మొల్లి లక్ష్మణరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రా రాము, మాజీ సర్పంచ్ వాండ్రాసి అప్పలరాజు, బోణి సత్య వర ప్రసాద్, 6వ వార్డు అద్యక్షులు దాసరి శ్రీనివాస్, తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు గోడి అరుణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఐక్యంగా ఉండేందుకే పౌర హక్కుల దినోత్సవం



అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం(విజయభాను న్యూస్) : అందరూ ఐక్యంగా ఉండేందుకే పౌర హక్కుల దినోత్సవం ప్రధాన ఉద్దేశమని ఆర్ ఐ నరేంద్ర అన్నారు. శనివారం మాకవరపాలెం మండలం బయ్యవరం గ్రామం లో పౌర హక్కుల దినోత్సవం జరిగింది. గ్రామంలో విగ్రహ ఏర్పాటుపై నెలకొన్న సమస్య పరిష్కరించడానికి అందరూ ఏకమవ్వాలని సూచించారు. సీనియర్ వసతిగృహ సంక్షేమ అధికారి అడిదెల బాబూరావు మాట్లాడుతూ చదువుపై అందరూ దృష్టి కేంద్రీకరించాలని, బాగా చదువుకునేందుకు ఉన్నత స్థాయికి వెళ్లేందుకు మాత్రమే గొడవ పడాలని అన్నారు. గ్రామంలోని మంచి నీటి ప్రవాహం కై ఏర్పాటు చేసిన వాల్వు మురికి నీటితో నిండి పోయి ఉండటాన్ని గ్రామ సర్పంచ్ తో సహా ఈవోపీఆర్డీ సీతా మహాలక్ష్మి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యమ్ అప్పలరాజు, వార్డెన్ రాము వి ఆర్ ఓ, పంచాయతీ కార్యదర్శి సమక్షంలో రెండు రోజుల్లో సమస్య శాశ్వత పరిష్కారానికి మార్గం చూపుతామని గ్రామస్తులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో..వాలంటీర్లు గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



# మండుతున్న ఎండలు

## - జనం లేక బోసిపోయిన రహదారులు



సబ్బవరం (విజయభాను న్యూస్) : జిల్లా వ్యాప్తంగా వారం రోజుల నుండి ఎండలు మండుతున్నాయి. సబ్బవరం మండలంలోని వారం రోజులుగా భానుడు ఉగ్ర రూపానికి జనం, వృద్ధులు చిన్న పిల్లలు బెంబేలెత్తిపో తున్నారు. రోహిణి కార్తి కు ముందే రోళ్లు పగిలేలా ఉష్ణోగ్రతలు ఠార్రెత్తిస్తున్నాయి. ఉష్ణోగ్రతల కు తోడు వడగాల్పులు పెరగ డంతో వృద్ధులు, చిన్న పిల్లలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు, రాత్రి 7 వరకూ వేడి తగ్గిపోవడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం తొమ్మిది దాటితే ఇంట్లో నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. శనివారం మధ్యాహ్నం సమయంలో ప్రధాన రహదారులు జనం లేక బోసిపోయి కనిపిస్తున్నాయి. ఎండలు ప్రభావంతో ఉపాధి కూలీలు, వ్యవసాయ కూలీలు పొలం పనుల్లో ఎండవేడిమికి భరించలేక చాలా ఇబ్బంది పడుతున్నారు. చిరు వ్యాపారస్తులు ఎండలు వేడిమికి, వడగాల్పుకు చాలా ఇబ్బంది పడుతున్నారు.

రానున్న వారం రోజుల్లో 40 నుంచి 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని ప్రజలు, వృద్ధులు, చిన్నపిల్లలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# పెద్ద కోడపల్లిలో ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి


## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇస్తున్న టీడీపీ నాయకులు



అల్లూరి జిల్లా. (విజయభాను) పాడేరు. పెదబయలు మండల టిడిపి నాయకులు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌ని కలిసి పెదబయలు మండలం మారుమూల పంచాయతీ అయినా పెద్ద కొడపల్లి లో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు, పెదబయలు మండలం లో ఉన్న మారుమూల పంచా యతీ అయినా కూతుర్లు, కీముడుపల్లి, పెద్ద కొడపల్లి, లక్షింపేట, కించురు, పంచాయితీలో నివసిస్తున్న సుమారు 15 వేల మంది జనాభా ఉన్నారని వైద్యం కోసం సుమారు 30 నుండి 40 కిలోమీటర్ల దూరం వెళ్లే పరిస్థితి నెలకొని ఉందని వైద్యం అందక అనేక మంది చనిపోయిన దుస్థితి ఆ ప్రాంతంలో నెలకొని ఉందని అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని మారుమూల గిరిజనులకు వైద్యం అందాలంటే పెద్ద కొడపల్లిప్రాంతంలో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందని కలెక్టర్ గారిని తెలుగుదేశం పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు, అలాగే పెద్ద కొడపల్లినుండి కీముడుపల్లి వరకు పెద్దకోడపల్లి నుండి కూతుర్ల వరకు తారు రోడ్డు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారిని కోరగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ వెంటనే ఎస్టిమేషన్ వేసి రోడ్డు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని కలెక్టర్ గారు హామీ ఇచ్చారని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు త్రినాథ్, మాజీ సర్పంచ్ తెలుగు మహిళ అధ్యక్షులు కీముడు మహేశ్వరి, కూడా భూషన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, రామారావు, మాజీ సర్పంచ్ ప్రసాద్, లకే రాజారావు, రామారావు, రవి,తాంగుల మహేశ్వరరావు, చిట్టిబాబు, పోతురాజు, కోటి, బుజ్జయ్య, లకే రామన్ దొర, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వీర వేంకట సత్యనారాయణస్వామి ని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉంది

## నాగవంశం కార్పొరేషన్ చైర్ పర్సన్ బొడ్డు అప్పల కొండమ్మ, అప్పలనాయుడు దంపతులు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పిలిస్తే పలికే దైవమైన అన్నవరం శ్రీశ్రీశ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి ని దర్శించు కోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆంధ్రప్రదేశ్ నాగ వంశం కార్పొరేషన్ చైర్ పర్సన్ బొడ్డు అప్పల కొండమ్మ,వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డు అప్పలనాయుడు దంపతులు అన్నారు.30 -04-2022 (శనివారం) అన్నవరం విచ్చేసిన బొడ్డు దంపతులకు ఆలయ అధికారులు సంప్రదాయ బద్ధంగా మేళ తాళాలతో స్వాగతంపలికి స్వామివారి దర్శనానికి ఏర్పాట్లు చేసారు.స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన బొడ్డు దంపతులకు ఆలయ అర్చకుల వేదాశీర్వచనం పలికి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా బొడ్డు దంపతులు మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి సారధ్యంలో రాష్ట్రం మరింత పురోగతి సాధిచాలని,ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్ధించినట్లు తెలిపారు.

# కాఫీ రైతుల సమస్యలు సెంట్రల్ కాఫీ టీం దృష్టికి



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (వి జయ భాను న్యూస్) మండ లం లోని సుంకరమెట్ట పంచాయతీ పరిధిలోగాల పెద్ద గుంగుడి గ్రామంలో కాఫీ సెంట్రల్ టీం పర్యటించరు ఈ సందర్భంగా సుంకరమెట్ట పంచాయితీ సర్పంచ్ గెమ్మెలి చిన్న బాబు కాఫీరైతుల సమస్యలు. సెంట్రల్ కాఫీ టీం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ముఖ్యమైన డిమాండ్స్. 1. గ్రామీణ ఉపాధి పని దినాలు ఒక జాబ్ కార్డు కి 200 రోజులు పని కల్పించాలి.2 ప్రతి రైతు కాఫీ తోటల అభివృద్ధికి ఇన్సురెషన్ ఉండాలి.3 పోడు పట్టాలు పొందిన ప్రతి రైతులకు ఎటువంటి వడ్డీ లేకుండా తోటకు 3 లక్షల నుండి 5 లక్షల వరకు రుణాలు మంజూరు చేయాలని. సెంట్రల్ టీం దృష్టికి సర్పంచ్ తీసుకుని తెలియ జేశారు .4 కాఫీ గిట్టుబాటు రేటు ఒక కిలో కి మూడు వందల నుండి 500 వరకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఫిక్సిడ్ కాఫీ రేటు నిర్ణయించాలని డిమాండ్ చేశారు . దాని ఫలితంగా జాతీయ గ్రామీణ ఉపాధి పని దినాలు ప్రతి జాబ్ కార్డు ఉన్నవారికి 150 రోజులు పెంచడం జరిగిందనారు 2. ప్రతి పోడు పట్టాలు ఉన్న రైతులకు వడ్డీ లేకుండా లక్ష రూపాయలు రుణము రైతులకు ప్రభుత్వం ఇవ్వడానికి ముందుకు రావడం జరిగిందనారు . ఏజెన్సీలో ప్రధాన పంటగా ఉన్న కాఫీ అభివృద్ధి చేయుటకు గతం నుండి గిరిజన సంఘం రైతులు అనేక పోరాటాలు ఆందోళన చేస్తూన్నా ఫలితంగా దానికి తోడు అరకు వేలి మండలం సుంకర మెట్ట సర్పంచ్ గెమ్మెలి చిన్న బాబు పట్టు విడవకుండా సెంట్రల్ టీం తో కాఫీ రైతుల డిమాండ్ పై చర్చించరు చర్చించిన ఫలితంగా కొన్ని సమస్యలు పరిష్కారం చేయుటకు అంగీకరించడం జరిగిందనారు భవిష్యత్తులో కాఫీ రైతుల సమస్యలు పరిష్కారానికి మరింత పోరాటం చేస్తామని ఈ సందర్భంగా గెమ్మెలి చిన్నబాబు సుంకరమెట్ట సర్పంచ్ అన్నారు.

# సీనియర్ పాత్రికేయుడు మడిపల్లి అచ్చిరాజుకు సేవా నివాళి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సీనియర్ పాత్రి కేయుడు, సంఘ సేవకుడు మడిపల్లి అచ్చిరాజు ప్రథమ వర్ధంతి సందర్భంగా పాత నగరం వివేకానంద సంస్థలో సంస్కరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా.. పలు సేవా కార్య క్రమాలు చేప ట్టారు. అనాధలకు అన్నసమారాధన నిర్వహించారు. నిరుపేదలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. వృద్ధులకు దుప్పట్లు అందజేశారు. ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ జహీర్ అహ్మద్, సీనియర్ పాత్రికేయుడు ఎం. యుగంధర్ రెడ్డి, ప్రముఖ సంఘసేవకుడు, వైసిపి నాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ, మక్సూద్ అహ్మద్, పలువురు పాత్రికేయులు దివంగత అచ్చిరాజుకు నివాళులర్పించారు.

# చందనస్వామి నిజరూప దర్శనానికి సర్వం సిద్ధం

**- మే 3 న స్వామి వారి చందనోత్సవం - ఉచిత సామాన్య భక్తుల కే తొలి ప్రాధాన్యత.ఇఓ సూర్య కళ,**
**- లక్ష మంది భక్తులు తాకిడికి తగ్గ ఏర్పాట్లు - ఈ సారి ప్రతీ వీఐపి టికెట్ తో స్వామి దర్శనం**





సింహచలం(విజయభాను న్యూస్) : సింహగిరి పై వేంచేసి చందనం తో కప్పబడి ఉన్న ఆ సింహగిరి చందనస్వామి చందనం పొరలు తొలగించు కొని భక్తులకు వైశాఖ శుద్ధ తదియ (అక్షయ తృతీయ) మే 3 న నిజరూపం లో భక్తులను కరుణించనున్నారు ఈ చందనోత్సవం పురస్కరించుకొని సింహగిరి అందంగా ముస్తాబు అయ్యింది.ఇఓ సూర్య కళ డైరెక్షన్ లో లక్ష మంది భక్తుల దర్శనానికి వీలుగా ఏర్పాట్లు చేశారు. అయితే ఈ సారి సాధారణ భక్తులకు అత్యధిక ప్రాధాన్యత అన్న మాటను ఆచరణ లో చూపించటానికి ఇఓ కృషి చేస్తున్నారు. అటు జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా ప్రముఖుల జాబితాను వడపోత చేశారు. వివిఐపి టిక్కెట్లు కోసం సుమారు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 600 సిఫార్సు లేఖలు వచ్చినట్లు తెలిసింది. ఇందులో మంత్రులు, ఎమ్మెల్యే లు, అధికారులు, న్యాయ మూర్తులు, రైల్వే, పోర్ట్, రెవెన్యూ , నేవి , పోలీస్ వివిధ ప్రభుత్వ శాఖలు వ్యక్తులు వున్నారు.అయితే వీరందరి డిమాండ్ ప్రకారం సుమారు 10 వేల వివిఐపి టిక్కెట్లు అవసరం వుంది.అయితే కేవలం 4 వేలకు ప్రముఖుల టిక్కెట్లు కుదించి ఆయా వ్యక్తుల, వారి స్థాయిల ను బట్టి కేటాయించారు. అందులో అతి ముఖ్యులకు మాత్రమే అయితే ప్రముఖులు, మంత్రులతో సహా అందరి చేత ఇఓ సూర్య కళ టిక్కెట్ తీయించినట్లే. ఆదివారం నుంచి వీటిని అందజేస్తారు. వెయ్యి రూపాయిల టిక్కెట్లను శనివారం రాత్రి నుంచే అందుబాటులోకి తెచ్చారు.అలాగే ఉద్యోగులకు మాత్రం ఉచితంగా ఫ్రీ పాసులు కేటాయించి న్యాయం చేశారు.ఇక పోతే చైర్మన్ కు తెల్లవారు ఘామున 2.30 నుంచి 3 గంటలకు తొలి దర్శనం కేటాయించ నున్నారు.అనంతరం 3.30 గంటలకు క్యూ లైన్లు నడపాలని అధికారుల ఆలోచన. అంతరాలయం లో వీవిఐపి లు వెల్లినప్పట్లీ సామాన్య భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రణాళిక చేశారు. క్యూ లైన్లలో భక్తులకు ఎయిర్ కూలర్లు పెట్టటానికి ఇఓ సూర్య కళ పిలుపు మేరకు ఇద్దరు దాతలు ముందుకు వచ్చారు. ఇప్పటికే ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. పార్కింగ్ సమస్య ను గుర్తించేందుకు ఇఓ సూర్య కళ ఆర్టిసి బస్సులో ప్రయాణించి పార్కింగ్ ప్రాంతాలు పరిశీలించారు. ఉత్సవం ఏర్పాట్లు పై ప్రత్యేక అధికారి, విజయ వాడ దుర్గ గుడి ఇఓ భ్రమరాంబ శనివారం ఇక్కడి ఇఓ సూర్య కళ తో భేటీ అయ్యారు. ప్రధానంగా సాధారణ క్యూ లైన్లు ఒకదశలో పైకి వెళ్లి మళ్ళీ కిందకు రావటం ఒకింత భక్తులకు కష్టంగా ఉండొచ్చని భ్రమ రాంబ అభిప్రాయ పడ్డారు.అది మార్పు చేయాలని అధికారులకు సూచించారని తెలిసింది. దేవాదాయ శాఖ కు చెందిన సుమారు రెండు వందల మంది డెప్యూటేసన్ సిబ్బంది చందనోత్సవం లో పని చేయనున్నారు.



# ఈనెల 3న జరుగనున్న శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి చందనోత్సవము

## సింహాచలం దేవస్థానం సందర్భముగా వాహనాల మీద వచ్చే భక్తులకు సూచనలు

సింహాచలం (విజయభాను న్యూస్) : వాహనాలపై వచ్చే భక్తుల కొరకు కొండ దిగువన అడవివరం జంక్షన్, పాత గోశాల జంక్షన్ మరియు పాత బస్ స్టాండ్ జంక్షన్ ల వద్ద పార్కింగ్ ప్రదేశములు ఏర్పాటు చేయడమైనది. రూ.1200/- మరియు రూ..1000/- టిక్కెట్లు కల్గియున్నవారు హనుమంత వాక జంక్షన్ మీదుగా వచ్చి తమ వాహనములను కృష్ణాపురం కొత్త గోశాల లేదా న్యూ టోల్ గేటు వద్ద రెసిడెన్షియల్ స్కూల్ గ్రౌండ్ లో పార్కింగ్ చేసుకుని అక్కడే దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులలో కొండ మీదకు చేరుకో వలెను దర్శనం అనంతరం అవే ప్రత్యేక బస్సులలో తమ పార్కింగ్ ప్రదేశాలకు చేరుకుని తమ తమ వాహనాలలో హనుమంత వాక మీదుగా వెళ్ళవలెను.

హనుమంతవాక వైపు నుండి వచ్చు రూ.300/- మరియు ఉచిత దర్శనం భక్తులు అడవివరం జంక్షన్ చేరుకొని తమ వాహనములను అక్కడ ఆయా వాహనాలకు నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాలలో నిలుపుకొని, అక్కడ నుంచి ఉచిత ఆర్టీసీ బస్సులలో కొండ మీదకు చేరుకోవలెను సత్తరువు జంక్షన్ (శోంట్యాం రోడ్) వైపు నుండి వచ్చు రూ.300/- మరియు ఉచిత దర్శనం భక్తులు అడవివరం జంక్షన్ చేరుకొని తమ వాహనములను అక్కడ ఆయా వాహనాలకు నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాలలో నిలుపుకొని, అక్కడ నుంచి ఉచిత ఆర్టీసీ బస్సులలో కొండ మీదకు చేయకోవలెను. గోపాలపట్నం మరియు వేపగుంట వైపు నుండి కార్లు, ఆటోలలో వచ్చు రూ..300/- మరియు ఉచిత దర్శనం భక్తులు పాత గోశాల జంక్షన్ చేరుకొని తమ వాహనములను అక్కడ ఆయా వాహనాలకు నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాలలో నిలుపుకొని అక్కడ నుంచి ఉచిత ఆర్టీసీ బస్సులలో కొండ మీదకు చేరుకోవలెను.

గోపాలపట్నం మరియు వేపగుంట వైపు నుండి ద్విచక్ర వాహనములపై వచ్చు భక్తులు సింహా చలం ఆర్టీసీ బస్సు స్టాండ్ వరకు చేరుకొని, తమ వాహనములను అక్కడ ఆయా వాహనాలకు నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాలలో నిలుపుకొని, అక్కడ నుంచి ఉచిత ఆర్టీసీ బస్సులలో కొండ మీదకు చేరుకోవలెను. అడవివరం జంక్షన్ వద్ద విశాలమైన రోడ్లు మరియు పార్కింగ్ ప్రదేశాలు ఉన్నందున భక్తులు సాధ్యమైనంత వరకు అడవివరం జంక్షన్ చేరుకో వలసినదిగా విజ్ఞప్తి. చందనోత్సవం సందర్భంగా విధులకు హాజరు అయ్యే అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది యొక్క ద్విచక్ర వాహనాలు కొండ దిగువన గల సింహా చలం ఆర్టీసీ బస్సు స్టాండ్ వద్ద కేటాయిం చబడిన ప్రత్యేక పార్కింగ్ ప్రదేశములలో నిలుపుకొని ఉచిత ఆర్టీసీ బస్సులలో కొండ మీదకు చేరు కోవలెను. కొండ మీదకు ద్విచక్ర వాహనములు అనుమతించబడవు.

భక్తుల కొరకు దేవస్థానము వారు ఏర్పాటుచేసిన వాహనములు తప్ప మరియే ఇతర వాహనములు చందనోత్సవం సంద ర్భంగా కొండ మీదకు అనుమతించ బడవు.మెట్ల మార్గం ద్వారా మరియు ఉచిత బస్సుల ద్వారా వచ్చే భక్తులు 3 వ తేదీ సాయంత్రం 6.00 గంటల లోగా దేవస్థానం కొండ పైకి చేరుకోవాలి. 6.00 గంటల తర్వాత మెట్లమార్గం మూసివేయ బడుతుంది ఉచిత బస్సుల సౌకర్యం కూడా ఆపివేయ బడుతుంది.

వేసవి కాలం అయినందున భక్తుల సౌకర్యార్థం క్యూలైన్ లకు టెంట్లు ద్వారా నీడను కల్పించే ఏర్పాట్లు చేయడమైనది క్యూలైన్లలో ఉన్న భక్తులకు మంచి నీరు,మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్ లను ఉచితంగా దేవస్థానం కల్పిస్తుంనది అంతే కాకుండా 30 కి పైగా స్వచ్ఛంద సంస్థలు కూడా ఉచితంగా ఆహారం మంచి నీరు అందించ నున్నారు ప్రసాదం లడ్డు విక్రయం కొండ దిగువన ఉన్న వాహనాలు పార్కింగ్ స్థలాలైన న్యూ టోల్ గేట్ మరియు గోశాల వద్ద ఏర్పాటు చేయడమైనది. కొండ దిగువన ఉన్న టిటిడి చౌల్ట్రీ ఎగ్జిక్యూటివ్ అధికారి కార్యాలయం వద్ద కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడమైనదని భక్తులు సమాచారం తెలుసుకొనుటకు గానూ 0891-2715435 గల ఫోన్ నెంబర్ ను అందుబాటులో ఉంచడమైనది. దేవస్థానం కొండపై భక్తుల కొరకు మౌలిక సదుపాయాలను కల్పించడం తోపాటు అగ్నిమాపక అంబులెన్స్ సర్వీసులను కూడా దేవస్థానం ఏర్పాటు చేయడమైనది ఏడాది కొకసారి వచ్చే ఈ అరుదైన అవకాశాన్ని భక్తులు శ్రద్ధతో, నమ్రతతో నిశ్శబ్దం పాటిస్తూ స్వామివారిని దర్శించు కోవాలని వారి అనుగ్రహ ప్రాప్తిని పొందాలన్నారు ఈ విషయమై భక్తులందరూ దేవస్థానం అధికారులకు సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేయడమైనది.

**ఎగ్జిక్యూటివ్ అధికారి**
**శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామి**
**వారిదేవస్థానం, సింహాచలం,**

# గెలవడానికే జన్మించామనే నమ్మకంతో ముందుకు సాగండి

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి




విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : గెలుపును అందుకోవడానికే జన్మించామనే నమ్మకంతో ముందుకు సాగాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఏయూ న్యాయ కళాశాలలో ఏర్పాటు చేసిన న్యాయ కళాశాల విద్యార్థుల యూత్ పార్లమెంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ భయం ఎరుగని హృదయాలు యువత సొంతమని, తాము నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి నిరంతరం పనిచేస్తాయన్నారు. తమ ప్రయత్నంతో అసాధ్యాలను సైతం సుసాధ్యం చేసుకుంటున్నారన్నారు. ప్రత్యక్షంగా విభిన్న అంశాలను నేర్చుకోవడం విస్తృ అవగాహనకు మార్గం చూపుతుందన్నారు. చట్టసభల్లో జరిగే కార్యక్రమాలు, చట్టాల రూపకల్పన, ఆమోదం, అమలు తదితర అంశాలపై అవగాహన పొందడానికి ఇది ఎంతో ఉప యుక్తంగా నిలుస్తుందన్నారు. ఏయూ న్యాయ కళాశాల ఉప రాష్ట్రపతులను, రాష్ట్రపతిని, పార్లమెంట్ స్పీకర్‌ను, కేంద్ర మంత్రులను, ఏపీలను, సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయ మూర్తులను అందించిందన్నారు. కేంద్ర ఎన్నికల కమీషనర్‌గా ఏయూ పూర్వవిద్యార్థులు పనిచేసారని గుర్తుచేశారు. ఇటువంటి ఉన్నత స్థానాలకు నేటి తరం యువత ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయ లక్ష్మి, ఆచార్య డి.సూర్య ప్రకాశ రావు తదిరతులు ప్రసంగించారు.



# ఘనంగా జరిగిన శ్రీశ్రీశ్రీ నూకాలమ నెల పండుగ

భీమునిపట్నం : భీమిలి గ్రామదేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ మహోత్సవాలు మార్చి 30 నుంచి ఏప్రిల్ 2వరకు ఘనంగా నిర్వహించిన నేపథ్యంలో శనివారం నెల పండుగ సందర్భంగా బస్టాండ్ వద్ద నున్న అమ్మవారి చదురు పట్టు నుంచి పులి వేషాలు,తీన్ మార్ డప్పులు,నేల వేషాలు,బాణసంచా కాల్పులతో పురప్రజలతో ఊరేగింపుగా ఆలయంలోకి వెళ్ళి పూజా కార్యక్రమాలు నిర్వహించారు..సాయంత్రం 4గంటలకు నూకాలమ్మ ఆలయం నుంచి పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు , గంటస్థంబం వద్ద బాణసంచా, నేలవేషాలు ప్రదర్శన నిర్వహించారు. అలాగే ఆర్థిక సహాయం చేసిన దాతలకు, సహాయ సహకారాలు అందించిన అధికారులుకు,ఉత్సవ కమిటీ సభ్యులుకు ఉత్సవ కమిటీ వారిచే సన్మాన కార్యక్రమం అనంతరం రేలారే రేలా, మిమిక్రి,ఆర్కెస్ట్రా తదితర సాంస్కృతిక కార్య క్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు ముత్తంశెట్టి మహేష్, అద్యక్షులు మైలపిల్లి లక్ష్మణరావు, కార్యదర్శి కనకల అప్పలనాయుడు ,కోశాధికారి పాసి మధుసూధనరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వాసుపిల్లి ఎల్లాజీరావు, కో ఆర్డినేటర్ వాడ మొదలు. జగ్గారావు. ఆలయ కమిటీ సభ్యులు మైలపల్లి.షణ్ముఖ రావు , గంటా నూకరాజు, వై సీ పీ. నాయుకులు అక్కరమాని రామునాయుడు , చిల్ల.వంశీ రెడ్డి , బిజెపి కో ఆర్డినేటర్ కె.రాము నాయుడు తది తరులు పాల్గొన్నారు.

# నిమ్మలపాడు, కరకవలస, రాల్లగరువు అక్రమ మైనింగ్ రద్దు చేయాలి

## బినామీ కాంట్రాక్టర్లను తరిమేయాలి : జెడ్పీటీసీ దీసరి గంగరాజు



అక్రమ మైనింగ్ ఆపాలని, బినామీ కాంట్రాక్టర్లను తరిమివేయాలని రైతులతో సమావేశమైనఅనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు

అనంతగిరి (విజయభాను న్యూస్) అనంతగిరి మండలం వాలాసి పంచాయతీ నిమ్మలపాడు,కలకవలస, రాళ్ళగరువు, గ్రామల పరిధిలో జరుగుతున్న అక్రమ మైనింగ్ రద్దు చేయాలని ఆయా గ్రామల గిరిజనులతో సమావేశమై చర్చిస్తున్న అనంతగిరి జడ్పీటీసీ దీసరి.గంగరాజు పంచాయతీ అనుమతులు లేకుండా చేస్తున్ననిమ్మలపాడు అక్రమ మైనింగ్ రద్దు చేయాలని స్థానిక గిరిజన సొసైటీలకు భూమి గల రైతులకు మైనింగ్ అనుమతులు ఇవ్వకుండా బడా బాబులు ఆదేశించిన వారికే అనుమతులు రావడం దారుణంస్థానికులకు కాకుండా స్థానికేతరులకుఎపీఎండిసి నుండి మంజూరైన లీజులు రద్దుచేయాలని, ఎపీఎండిసి మైనింగ్ తవ్వకాలు జరిగిన యెడల స్థానికులకు100ఉద్యోగాలు ఇవ్వాలనిఎకర భూమికి కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలనిఈ సందర్భంగా అనంతగిరి జడ్పీటీసీ దీసరి.గంగరాజు రాళ్ళగరు గ్రామంలో గిరిజనులతో మాట్లాడుతూ ఎపీఎండిసి మైనింగ్ కార్పొరేషన్ తరుపున దురియ.రుక్మిణి.రొబ్బ.శంకర్ పేరున ఎపీఎండిసి టెండర్ల అనుమతులు మంజూరు చేశారు. ఎపీఎండిసి నుండి ప్రైవేట్ మైనింగ్ బడా బాబులు తీసుకుని రాజ్యాంగ పరంగా 5వ షెడ్యూల్ పరిధిలో ఉన్న1/70 భూ భదలం యింపు చట్టం గాని 1998 పీసా చట్టాలకు వ్యతిరేకించి,పంచాయతీ అనుమతులను కూడ ధిక్కరించి అడ్డగోలుగా మైనింగ్ అక్రమంగా తరలించుకు పోవడానికి ప్రయత్నం చేస్తున్నారు.గిరిజనుల జీరాయితీ,బంజరు భూములలో సాగులో ఉన్నారు. వందల కోట్లు మైనింగ్ వ్యాపారం చేస్తారు. గిరిజనులకు మాత్రం ఎకర భూమికి 50 వేల నుండి లక్ష (100000)రూపాయలకు బేరం ఆడతారు. విన్నకపోతే బెదిరింపులకు పాల్పడతారు.వారి వారి పిల్లల తరాలకు వారసత్వంగా భూములపై ఆధారపడి బ్రతికే మిమ్మల్ని శాస్వతముగా దూరం చేస్తున్నారు.ఎపిఎండీసీ ఇక్కడ నుండి తరలించుకు పోతున్న మైనింగ్ ఒక్క టన్నుకు 750 రూపాయలు తీసుకొంటుంది .ప్రభుత్వానికి 125 రూపాయలు కడుతున్నారు.మిగిలిన 625 రూపాయలు ఎమైనట్లు ఇందులో స్థానిక గిరిజనుల వాటా ఎంత ?గిరిజనులకు ఉద్యోగాలు లేవు,ఉపాది లేదు,భూములకు నష్ట పరిహారాలు లేదు, వేరే ప్రాంతాల నుండి ఎపీఎండిసి ఉద్యోగుల ద్వారా మైనింగ్ పనులు చేయిస్తున్నారు.మైనింగ్ తవ్వకాలు జరిగితే స్థానిక గిరిజనులకు 100 ఉద్యోగాలు ఇవ్వాలని, ఎకర భూమికి కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని,నిమ్మలపాడు కేంద్రంగా మెడికల్ సబ్ సెంటర్ కట్టాలని, పంచాయతీకి కేటాయించే సీనరేజి నిధులతో మంచినీరు, సిసి రోడ్లు వంటి అభివృద్ధి పనులు చేప్పటాలని డిమాండ్ చేశారు. ఈకార్య క్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమేల. నాగులు, వేంగడ మాజీ సర్పంచ్ సివేరి.కొండలరావు, వాలాసి మాజి సర్పంచ్ కేరంగి.ధర్మన్న, జన్ని.పండన్న,బాలరాజు,నరాజీ.సురేష్,వెంకటస్వావి, లచ్చన,వాలాసి వార్డు మెంబర్ లచ్చన్న వివిద గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ఆశ్రయించిన ప్రతి ఒక్కరికి సత్వర న్యాయం జరగాలి

- మహిళ భద్రతకు సీఎం జగన్ పెద్ద పీట వేస్తున్నారు.
- మహిళ రక్షణ కోసం దిశ చట్టాన్ని రూపొందించడం జరిగింది.
- జిల్లాలో 7.31లక్షల మంది దిశ యాప్ ను డౌన్లోడ్ చేసుకున్నారు.
- రాష్ట్రంలో దిశ పోలీసు స్టేషన్ల పని తీరు అద్భుతంగా ఉంది.
- మహిళా రక్షణ విషయంలో రాజీ పడేది లేదు
- రాష్ట్రం హెూంశాఖ మంత్రి తానేటి వనిత




మధురవాడ : (విజయభాను న్యూస్) : బాధితులైన మహిళలు పోలీస్ స్టేషన్ కు ఆశ్రయించిన ప్రతి ఒక్కరికి సత్వర న్యాయం జరగాలని రాష్ట్ర హెూంశాఖ మంత్రి తానేటి వనిత ఆదేశాలు జారీ చేశారు. శనివారం విశాఖపట్నం ఎండాడ లోని దిశ పోలీస్ స్టేషన్ ను హెూం శాఖ మాత్యులు తానేటి వనిత సందర్శించారు.అనంతరం మీడియా ప్రతినిధులతో హెూం మినిస్టర్ తానేటి వనిత మాట్లాడుతూ దిశ పోలీసు స్టేషన్ ను ఆశ్రయించిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూడాలని పోలీసులను ఆదేశించారు.

మహిళల భద్రత విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెూంమంత్రి హెచ్చరించారు. మహిళల కోసం ప్రత్యేకంగా దిశ మహిళా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. మహిళలు తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకోవడానికి దిశ పోలీసు స్టేషన్లు ఎంతగానో ఉపయోపడు తున్నాయన్నారు.

గత ప్రభుత్వ హయాంలో మహిళ్పై దాడులు జరిగినప్పుడు వారు తమ బాధను చెప్పుకొనేందుకు దిశ వంటి స్టేషన్లు లేవు. ప్రతి దిశ పోలీసు స్టేషన్ కు కావాల్సిన అన్ని సౌకర్యాలను సీఎం జగన్ ఏర్పాటు చేశారు. విశాఖ జిల్లాలో 7 లక్షల 31 వేల మంది దిశ యాప్ ను డౌన్లోడ్ చేసుకున్నారు. ఇప్పటి వరకు తొమ్మిది వందల మంది మహిళలు దిశ యస్ ఓ యస్ ద్వారా రక్షణ పొందారు.

రాష్ట్ర వ్యాప్తంగా కోటి 24 లక్షల మందికి పైగా దిశ యాప్ ను డౌన్లోడ్ చెసుకున్నారు. దిశ యాప్ వలన వ్యక్తి గత వివరాలు బైటకు వస్తాయని అపోహలు వద్దు. రాష్ట్రంలో దిశ పోలీసు స్టేషన్ల పని తీరు అద్భుతంగా ఉంది. చదువుకొనే విద్యార్థినిలు దిశ యాప్ ను తప్పకుండా డౌన్లోడ్ చేసుకోవాలి సీఎం జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి. మహిళల రక్షణ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పరిపాలన చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో నగర సీపీ శ్రీకాంత్, దిశా ఏసిపి ప్రేమ్ కాజల్, ఎమ్మెల్సీ వరదు కల్యాణి, మేయర్, ఇతర వైస్సార్సీపీ నాయకులు, ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## గంజి ప్రసాద హత్య సంఘటనపై స్పందిస్తూ....

- వైస్సార్సీపీ నాయకుడు గంజి ప్రసాద్ ను దారుణంగా చంపారు. చనిపోయిన గంజి ప్రసాద్ వైస్సార్సీపీ నేత గంజి ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించడానికి ఎమ్మెల్యే వెళ్లారు. హత్య సంఘటన గురించి తెలిసిన వెంటనే ఏలూరు ఎస్పీతో మాట్లాడాను. జరిగిన సంఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

దాడికి కారణం ఏమిటి అనే దానిపై పోలీసులు పూర్తి స్థాయిలో ఎంక్వైరీ చేస్తున్నారు.టీడీపీ కార్యకర్తలు వరుసగా మహిళల మీద పడుతున్నారు. మహిళలను టీడీపీ నేతలు ఇబ్బంది పెట్టి, వారే ప్రభుత్వం కు వ్యతిరేకంగా నిరసనలు తెలువుతున్నారు.విశాఖలో మహిళ లపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేశాము.మహిళల మీద దాడి చేసిన వారు ఎంతటి వారైనా వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు.




## బాలల న్యాయవ్యవస్థపై సమీక్ష

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : బాలల హక్కుల ఉల్లంఘన లేకుండా కృషి చేయాలని జాయింట్ కలక్టర్ కె.యస్. విశ్వనాథన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం ఆయన చాంబర్లో బాలల న్యాయ చట్టం అమలు మరియు చట్టం ద్వారా ఏర్పడిన బాలల సంక్షేమ సమితి పనితీరును సమీక్షించారు. అధికారులందరూ సమైక్యతతో పనిచేయాలని సూచించారు. బాలల రక్షణ గృహాలను మ్డెడికల్ ఆఫీసర్స్, తహసీల్దారులు, ఎస్ హెచ్ ఓ లు క్రమం తప్పకుండా సందర్శించాలని తెలియజేస్తూ ఏమైనా సమస్యలు ఉంటే నోడల్ అధికారి ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

అనంతరం నేచర్ చైల్డ్‌లైన్ ద్వారా తయారు చేసిన IEC గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శరత్, సిడబ్ల్యూసి, చైల్డ్ లైన్, లేబర్ , జిల్లా మహిళా ,బాలలు మరియు రిహాబిటేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఆస్తి పన్ను రాయితీ పై ప్రజల నుంచి విశేష స్పందన

- నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రభుత్వం వారు కల్పించిన ఆస్తిపన్ను పై 5 శాతం రాయితీకి మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో పన్ను చెల్లింపు దారులనుండి విశేష స్పందన లభించిందని శనివారం ఒక ప్రకటనలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో మునుపెన్నడూ లేనంతగా ఏప్రిల్ నెల మాసంలో వంద కోట్ల రూపాయలకు పైబడి ఆస్తిపన్ను వసూలుచేయుట జరిగిందని, ఏప్రిల్ నెల 30వ తేదీ లోగా ఆర్థిక సంవత్సరం మొత్తం ఆస్తిపన్ను చెల్లించిన అసెస్మెంట్స్ పై 5 శాతం పన్ను రాయితీ కల్పించబడినదని ఇందుకు సంబంధించి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ జారీ చేసిన మార్గదర్శకాలు అనుసరించి డి.సి.(రెవిన్యూ), జోనల్ కమిషనర్లు, రెవిన్యూ అధికారులు, క్షేత్రస్థాయి రెవిన్యూ సిబ్బంది, రెవెన్యూ అడ్మిన్స్, అందరూ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించుట జరిగిందని తెలిపారు. వార్డు సచివాలయాల పరిధిలో ప్రతి ఇంటింటికి రెవిన్యూ సిబ్బంది, రెవెన్యూ అడ్మిన్స్ వెళ్ళి 5 శాతం పన్ను రాయితీ గూర్చి ఆస్తిపన్ను చెల్లింపు దారులకు అవగాహన కల్పించుట వలన గత ఆర్థిక సంవత్సరం అనగా 2021 ఏప్రిల్ మాసంలో సుమారు రూ.81 కోట్ల ఆస్తిపన్ను వసూలు కాగా, ఈ ఆర్థిక సంవత్సరం 2022 ఏప్రిల్ నెలలో సుమారు రూ.105 కోట్ల పైగా ఆస్తిపన్ను వసూలు చేయుట జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వారు కల్పించిన ఈ అవకాశం ఉపయోగించికొని ఆస్తిపన్ను చెల్లించి, తద్వారా నగర అభివృద్ధికి తోడ్పుతున్న నగర ప్రజలకు నగర మేయర్ కృతజ్ఞతలు తెలిపారు. ఆస్తి పన్ను వసూలుకు విశేష కృషి చేసిన ప్రతి ఒక్క రెవిన్యూ అధికారులను, రెవిన్యూ సిబ్బందిని, రెవెన్యూ అడ్మిన్లను మేయర్ అభినందనలు తెలిపారు. ఈ అవకాశం వినియోగించుకొనలేకపోయిన మిగిలిన ఆస్తిపన్ను చెల్లింపుదారులు జూన్ 30వ తారీకు లోగా ఆస్తిపన్ను బకాయిలు చెల్లించి మొదటి అర్ధ సంవత్సరం ఆస్తిపన్నుపై జరిమానా రూపంలో విధించు వడ్డీ చెల్లింపునకు గురి కావద్దని మేయర్ తెలిపారు. నగర ప్రజలు అందరూ మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తిపన్ను, ఖాళీ స్థలముల పన్ను మరియు మంచినీటి కొళాయి చార్జీల బకాయి మొత్తములను వెంటనే చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలియజేశారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com